అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 288 | 30-11-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ

- కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ
- ఇరువురు నేతలు బ్రేక్‌ఫాస్ట్ చర్చలు
- 2028లో గెలుపు కోసం చర్చించామని వెల్లడి

2 లో..



కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. ఇక్కడ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు కాంగ్రెస్ నానా తంటాలు పడుతోంది. ఎట్టకేలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య శనివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ జరిగింది. దీనికి సంబంధించి డీకే శివకుమార్ ఎక్స్‌లో పోస్ట్ కూడా చేశారు. ఉదయం బెంగళూరులోని కావేరి నివాసంలో అల్పాహార సమావేశం కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిశానని డీకే చెప్పారు.

## ఎపివైపు దూసకొస్తున్న దిత్వా తుపాన్

మూడురోజుల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు

అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన విపత్తుల నిర్వహణ సంస్థ

దిత్వా తుఫాను ఆంధ్రప్రదేశ్ వైపునకు దూసుకుని వస్తోంది. దీంతో పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు. నైరుతి బంగాళాఖాతం ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను ప్రభావం కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.

## స్లీపర్ బస్సు ప్రమాదాలపై ఆందోళన

ఆ బస్సులను తక్షణం పక్కన పెట్టేయండి

రాష్ట్రాలకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశం

ఇటీవల స్లీపర్ బస్సుల కారణంగా జరిగిన పలు రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ రంగంలోకి దిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను తక్షణం పక్కనపెట్టేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలు జారీ చేసింది.

వార్త 2లో

## ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

- స్ట్రాటజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు.

వార్త 2లో

## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ దీక్షా దివస్

- సిద్దిపేటలో హరీష్ రావు బైక్ ర్యాలీ
- తెలంగాణ భవన్‌లో కెటిఆర్ నివాళి





రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. సిద్దిపేటలో అంబేడ్కర్ విగ్రహానికి హరీశ్‌రావు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోనూ దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ భవన్‌కు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చాయి.

వార్త 2లో



2

## భూములు అమ్ముకునే కుట్ర

గ్లోబల్ సమ్మిట్ పేరుతో
రియల్ వ్యాపారం
సిఎం రేవంత్‌పై సిద్దిపేట
ఎమ్మెల్యే హరీష్ ఆరోపణలు

## రేవంత్ సొంతూరులో సర్పంచ్ ఏకగ్రీవం

పోటీచేసే వారి నుంచి ఒకరిని ఎన్నుకోవాలని నిర్ణయం

కొడంగల్, అక్షరకలం ప్రతినిధి

సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లె సర్పంచ్ ఏకగ్రీవమైంది.. ఎస్సీకి రిజర్వ్ అయిన కొండారెడ్డిపల్లె సర్పంచ్ పదవికి 15 మంది పోటీ పడ్డారు. చివరికి సర్పంచ్ ఎన్నికను గ్రామ పెద్దలు ఏకగ్రీవం చేశారు.. 15 మందిలో ఒకరి పేరును సీల్డ్ కవర్‌లో ప్రకటించనున్నారు. ఎవరి పేరు వచ్చినా గ్రామం మొత్తం సమిష్టిగా ఆ నిర్ణయాన్ని గౌరవించాలనేది గ్రామ నాయకత్వం అభిప్రాయంగా చెబుతున్నారు. మరోవైపు.. మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు నేటితో పూర్తయ్యింది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించినట్టు అధికారులు తెలిపారు. గురువారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తుండగా శుక్రవారం సర్పంచి పదవులకు 4,901 నామినేషన్లు వచ్చాయి. దీంతో మొత్తం నామపత్రాల సంఖ్య 8,198కి చేరింది. అటు మొన్న, నిన్న కలిపి వార్డు సభ్యులకు 11,502 నామినేషన్లు దాఖలైనట్టు అధికారులు వెల్లడించారు. తొలి విడతలో 4,236 సర్పంచ్, 37,440 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ డిసెంబర్ 3. డిసెంబర్ 11న మొదటి దశ ఎన్నికలు జరుగుతాయి. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుంది, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

- అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం
- ఫేక్ కాల్స్ ఎత్తి సమాచారం ఇవ్వరాదు
- అనుమానం ఉంటే 1930కు ఫిర్యాదు చేయాలి
- ప్రజలను అప్రమత్తం చేసిన సిటీ సైబర్ క్రైమ్

పేజీ 3లో




## తెలంగాణలో రాజకీయ కోలాహలం

ముగిసిన తొలిదశ నామినేషన్ల గడువు

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

:తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. రాష్ట్రంలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారంతో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. తొలి రోజే సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభించింది. రాష్ట్రవ్యాప్తంగా తొలిరోజు సర్పంచి పదవుల కోసం 3,242 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 1,821 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 4901 నామినేషన్లు దాఖలు. రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9643 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8198 నామినేషన్లు, 11502 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు అయినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 189 మండలాల్లోని 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించనున్నది. 30వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన చేపడతారు. డిసెంబర్ 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. అదే రోజు పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు.

## సర్పంచ్ పదవికి పోటీలో మాజీ మావోయిస్ట్

శివంగలపల్లి సర్పంచ్ స్థానానికి పోటీకి సిద్దం

రాజన్నసిరిసిల్ల, అక్షరకలం ప్రతినిధి

):తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి మాజీ మావోయిస్టు నేత జ్యోతి బరిలోకి దిగుతున్నారు. మావోయిస్టు పార్టీలో 19 సంవత్సరాలుగా పనిచేసి ప్రజా సమస్యల పోరాటానికి కృషి చేశానని, 2023 సంవత్సరంలో సంవత్సరంలో లొంగిపోయిన అనంతరం, గ్రామంలో ప్రజల సమస్యలపై దృష్టి సాధించినట్లు తెలిపారు. మూడేళ్ల క్రితం లొంగి పోయిన మాజీ మావోయిస్టు నేరెళ్ల జ్యోతి సర్పంచిగా పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా శివంగలపల్లికి చెందిన నేరెళ్ల జ్యోతి 2005లో దళ సభ్యురాలిగా చేరారు. కోనరావుపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠ శాలలో 2001లో పదో తరగతి చదివిన జ్యోతి.. 19 ఏళ్ల ప్రస్థానంలో జిల్లా కమిటీ సభ్యురాలి స్థాయికి చేరారు. రాష్ట్ర ప్రెస్ ఇన్ ఛార్జిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. 2023లో అనారోగ్య కారణాలతో కరీంనగర్ ఎస్పీ సుబ్బారాయుడు ముందు లొంగిపోయారు. ప్రస్తుతం గ్రామంలోనే ఉంటున్న జ్యోతి పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో శివంగలపల్లి సర్పంచ్ స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించారు.



6

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో డాక్టర్

అధికా లాభాల పేరుతో ఉన్నది ఊడ్చివేత

## ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

**స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020- 2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

## కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ

**కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ**

**ఇరువురు నేతలు**

**బ్రేక్‌ఫాస్ట్ చర్చలు**

**2028లో గెలుపు కోసం చర్చించామని వెల్లడి**

**బెంగళూరు, అక్షరకలం ప్రతినిధి**



కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. ఇక్కడ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు కాంగ్రెస్ నానా తంటాలు పడుతోంది. ఎట్టకేలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య శనివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ జరిగింది. దీనికి సంబంధించి డీకే శివకుమార్ ఎక్స్‌లో పోస్ట్ కూడా చేశారు. ఉదయం బెంగళూరులోని కావేరి నివాసంలో అల్పాహార సమావేశం కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిశానని డీకే చెప్పారు. కర్ణాటక ప్రాధాన్యతలు, ముందుకు సాగాల్సిన మార్గాలపై ఫలప్రదమైన చర్చ జరిగిందని వెల్లడించారు.అయితే, డీకే శివకుమార్ తన ఎక్స్ సందేశంలో తెలుపనప్పటికీ సీఎం సిద్ధరామయ్యతో టీపార్టీ మీటింగ్ ముఖ్యంగా రొటేషనల్ సీఎం ఒప్పందంపై చర్చించుకునేందుకే నన్నది అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకే ఇరువురు నేతలు టీపార్టీ మీటింగ్ పేరిట కలుసుకుని మాట్లాడుకున్నట్టు సమాచారం. ఇలా ఉండగా, 2023లో కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎవరు రాష్ట్రానికి సీఎం కావాలన్న ప్రశ్న ఉదయించింది. అయితే, అధిష్టానం సూచన మేరకు ఇరువురు నేతలు రొటేషనల్ ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రిగా వ్యవహరించలన్న ఒప్పందం జరిగింది. దీంతో సిద్దారామయ్య సిఎంగా, శివకుమార్ డిప్యూటీగా నియమితులయ్యారు. ఇప్పుడు, ఆయా కాలం పూర్తయ్యే సమయంలో, ఈ ఒప్పందం మళ్లీ తెరమీదకి వచ్చింది. ప్రజల ఎన్నికల తీర్పు ప్రకారం 2028 వరకు పూర్తి కాలంపాటు సీఎంగా వ్యవహరిస్తానని సీఎం సిద్ధరామయ్య పలు సందర్భాల్లో వ్యాఖ్యనించారు. అయితే, అదే సమయంలో పార్టీ హై కమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పుకొస్తున్నారు. దీంతో ఈ ఇప్పుడు ఈ అంశం మీద అందరి దృష్టి పడింది. మరోవైపు, ఢిల్లీలో సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలతో స్ట్రాటజీ గ్రూప్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఇరువురు నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశంలో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం కర్నాటక రాజకీయాల్ని కొత్త మలుపు తిప్పవచ్చు. దీంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. కెసి వేణుగోపాలు ఆదేశంతో తాము ఇద్దరం భేటీ అయ్యామని డిప్యూటి సిఎం డికె శివకుమార్ చెప్పారు. తాము 2028 ఎన్నికల గురించి చర్చించామని సిఎం సిద్ధరమాయ్య అన్నారు. ఈ భేటీ అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామని అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొం టోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ÷నైల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

## ఎపివైపు దూసకొస్తున్న దిత్వా తుపాన్

**మూడురోజుల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు**

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన విపత్తుల నిర్వహణ సంస్థ**

**అమరావతి, అక్షరకలం ప్రతినిధి**

దిత్వా తుఫాను ఆంధ్రప్రదేశ్ వైపునకు దూసుకుని వస్తోంది. దీంతో పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు. నైరుతి బంగాళాఖాతం ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను ప్రభావం కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రస్తుతానికి ఇది కారైకాల్‌కి 150 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 280 కిలోమీటర్లు, చెన్నైకి 350 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయిందని వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో 8 కిలోమీటర్ల వేగంతో తుఫాను కదులుతుందని వివరించారు. ఉత్తర వాయవ్య దిశగా కదులుతున్న తుఫాను చెన్నైకి అతి సమీపానికి వస్తుందని వివరించారు. ఈరోజు రాత్రికి తుపాను 60కిలోమిటర్ల వరకు ప్రయాణిస్తుందని చెప్పుకొచ్చారు. తీరానికి సమాంతరంగా ప్రయాణిస్తూ ఆయా ప్రాంతాలపై ప్రభావం చూపుతుందని అన్నారు. మూడు రోజుల్లో ఏపీలో కొన్నిచోట్ల భారీ, మరికొన్ని చోట్ల అతి భారీ, ఇంకొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రెండు రోజుల వరకు తుఫాను తీరం దాటే పరిస్థితి లేదని అన్నారు. తీరం దాటకుండానే తుఫాను క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఆదివారం తెల్లవారుజామునకు తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రభావంతో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. తుఫాను ప్రభావం దృష్ట్యా మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగి రావాలని కోరారు. మూడు రోజులపాటు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని సూచించారు.

## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ దీక్షా దివస్

**సిద్దిపేటలో హరీష్ రావు బైక్ ర్యాలీ**

**తెలంగాణ భవన్‌లో కెటిఆర్ నివాళి**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. సిద్దిపేటలో అంబేద్కర్ విగ్రహానికి హరీశ్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోనూ దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ భవన్‌కు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం మాట్లాడుతూ.. కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి పాల్గొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. దీక్షా దివస్ సందర్భంగా సంగారెడ్డిలో అమరవీరులకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, రాష్ట్ర నాయకులు దేవీప్రసాద్ ఇతర బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.

కొత్త ఊపు ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు అప్పటి పరిస్థితులను గుర్తుచేస్తూ ఆనాడు కరీంనగర్‌లో తీసిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు గుర్తుచేసుకున్నారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని.. సరికొత్త చరిత్రకు నాంది పలికిందని.. తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందని తెలిపారు. 'రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసీఆర్‌ది అని కొనియాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని అన్నారు.పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది అని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్ అని అన్నారు. నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రమే లేదని స్పష్టం చేశారు.దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యమని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కేసీఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు నా గుండెలో పదిలంగా ఉన్నాయని.. జై తెలంగాణ అని నినదీస్తున్నాయి.. తెలంగాణ స్ఫూర్తిని నిత్యం రగిలిస్తున్నాయని అన్నారు.





## 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

**ఆనాటి రోజులు గుర్తు చేసుకున్న కెటిఆర్, హరీష్**

దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక మలుపుగా నిలిచిన రోజు 2009 నవంబర్ 29 అని అన్నారు. రాష్ట్ర సాదనకు 16 ఏండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు నాంది పలికిందని అన్నారు. తెలంగాణ గమ్యాన్ని మార్చిన చారిత్రాత్మక రోజు అని తెలిపారు.కరీంనగర్‌లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన సమయంలో ప్రజల్లో నుంచి వచ్చిన ఆగ్రహ జ్వాలలు తెలంగాణ ఉద్యమానికి



## స్లీపర్ బస్సు ప్రమాదాలపై ఆందోళన

**ఆ బస్సులను తక్షణం పక్కన పెట్టేయండి**

**రాష్ట్రాలకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశం**

**న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి**

ఇటీవల స్లీపర్ బస్సుల కారణంగా జరిగిన పలు రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ రంగంలోకి దిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను తక్షణం పక్కనపెట్టేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ మార్గదర్శకాల ప్రకారం.. ఏఐఎస్:052, ఏఐఎస్:119 నిబంధనల మేరకు వాహనాలు ఉండేలా రిజిస్ట్రేషన్, రెన్యూవల్ సమయంలో చర్యలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి. బస్-బాడీ బిల్డింగ్ సంస్థలు, వాహనాల ఆపరేటర్లు నిబంధనలను అతిక్రమించకుండా కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయిలో ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. వాహనాల భద్రతకు సంబంధించి సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు (సీఐఆర్‌టీ) మార్గదర్శకాలను రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అమలు చేయాలి. ఎమర్జెన్సీ సమయాల్లో అడ్డంకిగా మారే అవకాశం ఉన్న బస్సులోపలి ఏర్పాట్లను తొలగించాలి. అవసరమైన మేరకు బస్సులను రికాల్ చేసి మార్పులు చేసేలా మార్గదర్శకాలు జారీ చేయాలి. మోటార్ వాహన చట్టం, ఏఐఎస్ ప్రమాణాల ఉల్లంఘనలకు బస్సు తయారీదారులతో పాటు అధికారులు కూడా బాధ్యులు అయ్యేలా చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాద ఘటనల్లో బాధితులకు సహాయం, పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి. ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన బస్సు ప్రమాదంలో 20 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ వద్ద ఫిర్యాదు దాఖలైంది. నిబంధనల అతిక్రమణ కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఇది జీవించే హక్కు ఉల్లంఘనేనని తెలిపారు. దీంతో.. ప్రమాదానికి గల కారణాలపై అధ్యయనం నిర్వహించాలని సీఐఆర్‌టీని ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశించింది.

## భూములు అమ్ముకునే కుట్ర

**సిద్దిపేట,**

గ్లోబల్ సమ్మిట్ పెట్టి భూములు అమ్ముకునేందుకు రేవంత్‌రెడ్డి ప్లాన్ చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం రియల్ వ్యాపరమం కోసమే ఈ సమ్మిట్ అని ఆరోపణలు చేశారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ..నవంబర్ 29వ తేదీ ఒక చరిత్ర.. ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు ఇదని చెప్పుకొచ్చారు. ఉద్యమానికి సిద్దిపేటకు అవినాభావ సంబంధం ఉందని గుర్తుచేశారు. సిద్దిపేటలో జరిగిన ఉద్యోగుల గర్జన ఒక చరిత్ర అని వివరించారు. కేసీఆర్ ఆమరణ దీక్ష ఒక చరిత్ర.. ఎన్నో త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు.'తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ సీఎం కేసీఆర్ పోరాడారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కేసీఆర్ పోరాటం గురించి మూర్ఖంగా మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9వ తేదీ తెలంగాణ రాష్ట్ర ప్రకటన కేసీఆర్ దీక్ష ఫలితమే. మిలియన్ మార్చ్ మా వంతు.. మిలియన్‌ల కొద్దీ డబ్బు మూటలు కట్టి ఢిల్లీకి పంపుడు కాంగ్రెస్ వంతు. తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్‌రెడ్డికి కోదండ రామ్ దగ్గర అయ్యారు. మన నిధులు, మన నీళ్లు మనకు దక్కేలా చేసింది కేసీఆర్.

# అక్స్‌ఫర్డ్ చర్చలకు రాకుండా అబద్ధాల ప్రచారం

### భారత్‌పై నోరు పారేసుకున్న పాక్ ప్రతినిధులు

### గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి

**న్యూఢిల్లీ,**

తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా తప్పుకోవడం అలవాటు చేసుకున్న పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. యూకేలో జరిగే ప్రముఖ చర్చలో పాల్గొనకుండా.. భారత్ అధికారులు వెనుదిరిగారంటూ తప్పుడు ప్రచారానికి తెర లేపింది. అయితే, దీన్ని భారత్ గట్టిగా తిప్పికొట్టింది. వివరాల్లోకి వెళితే.. యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో గురువారం భారత్– పాక్ అధికారుల మధ్య చర్చజరగాల్సి ఉంది. ఇందులో భారత్ తరఫున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవాణెళి, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌లు పాల్గొనాల్సి ఉంది. పాక్ నుంచి ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ, యూకేలోని రాయబారి మొహమ్మద్ ÷సైల్, రిటైర్డ్ జనరల్ జుబైరా మహమూద్ హయత్‌లు హాజరుకానున్నారు. అయితే, ఈ చర్చలో పాల్గొనకుండా భారత్ అధికారులు చివరి నిమిషంలో వెనుదిరిగారంటూ యూకేలోని పాక్ రాయబార కార్యాలయం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. 'పాక్ బృందం ఇప్పటికే లండన్‌లో సిద్ధంగా ఉంది. ఆక్స్‌ఫర్డ్ చర్చల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఇందులో పాల్గొనకుండా భారత్ బృందం వైదొలగాలని నిర్ణయించుకుందని యూనియన్ నిర్వాహకులు తెలిపారు. అందుకు గల కారణాలు మాత్రం తెలపలేదని ఎక్స్‌లో రాసుకొచ్చింది. అయితే పాక్ అబద్ధపు ప్రచారాన్ని భారత్‌కు చెందిన సీనియర్ న్యాయవాది సాయి దీపక్ గట్టిగా తిప్పికొట్టారు. పాక్ తన తప్పుడు ప్రచారాలను ఇంకా కొనసాగిస్తూనే ఉందని ఎద్దేవా చేశారు. సుబ్రమణియన్, నరవాణెళి కొన్ని కారణాల వల్ల చర్చకు హాజరుకాలేకపోతున్నందున, వీరికి ప్రత్యామ్నా యాలు చూపాలని యూనియన్ అధికారులు తనను కోరారని దీపక్ చెప్పారు. ఈ క్రమంలో తాను యూకేకు వెళ్లి మరో బృందంతో చర్చకు సిద్ధమయినట్లు తెలిపారు. అయితే.. చర్చకు కొన్ని గంటల ముందు యూనియన్ అధికారులు తనకు కాల్ చేసి.. పాక్ తరఫున హాజరవ్వాల్సిన బృందం యూకేకు రాలేదని వెల్లడించారన్నారు. దీంతో చర్చ ఆగిపోవడం తనకు ఆగ్రహం తెప్పించిందన్నారు. పాక్ బృందం కూడా యూకేలోనే ఉందని, భారత్‌తో చర్చల్లో పాల్గొనేందుకు భయపడి వెనుదిరిగినట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తమను ఎదుర్కోలేక పిల్లల వెనక దాక్కుందని ఎద్దేవా చేశారు. దాయాది బృందం ఇంకా ఆక్స్‌ఫర్డ్‌లోనే ఉంటే.. తమతో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దీపక్ పోస్టులతో పాక్ ప్రకటనలు తప్పు అని మరోసారి స్పష్టమైంది. పాక్ చర్చలో పాల్గొనాల్సి వస్తే బేలతనం బయటపడుతుందనే ఇలా చేసి ఉంటుందని అనుకుంటున్నారు.

# శుక్రమౌఢ్యమి ప్రవేశంతో శుభకార్యాలకు సెలవు

### ఫిబ్రవరి వరకు ముహూర్తాలు లేవంటున్న పండితులు

**తిరుమల,**

గ్రహాల గమన స్థితిని బట్టి ఇప్పుడు శృక్ర మౌఢ్యమి నడుస్తోంది. దీంతో శుభకార్యాలకు తావు లేదు. సాధరణంగా డిసెంబర్‌లో మళ్లీ మంచి ముహూర్తాలు వచ్చేవి కానీ ఈ యేడు అలాంటి అవకాశం లేదు. ఈసారి దాదాపు మూడు నెలల పాటు శుభ ముహూర్తాలు లేవని పండితులు సెలవిస్తున్నారు. ఈనెల 26న మార్గశిర మాసం శుద్ధ షష్ఠి నుంచి ప్రారంభమైన శుక్ర మౌఢ్యమి మాఘ బహుళ అమావాస్య ఫిబ్రవరి 17 వరకూ కొనసాగనుంది. దీంతో సుమారు 84 రోజుల పాటు శుభకార్యాలకు ముహూర్తాలు లేవు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. ఒక గ్రహం సూర్యుడి కిరణాలలో కనుమరుగై పోవడాన్ని మౌఢ్యమి అంటారు. దీనినే వాడుక భాషలో మూఢమి అంటే



చీకటి అంటారు. శుభకార్యాలకు గురుడు ఎంత ప్రధాన కారకుడో శుక్రుడూ అంతే ప్రభావం కలవాడు. గ్రహశక్తులు బలహీనమవడంతో శుక్ర గ్రహం సూచించే ఫలితాలు అంతగా అనుకూలంగా ఉండవు. శుక్రుడు బలహీనం అయితే సంబంధాలు, వివాహ జీవితం, ఆర్థిక స్థిరత్వంలో ప్రతికూలతలు ఏర్పడతాయని జ్యోతిషులు చెబుతున్నారు. అందుకే శుక్ర మౌఢ్యం ఉన్న కాలంలో శుభకార్యాలు జరిపించడం శుభసూచకం కాదని సూచిస్తున్నారు. మార్గశిర, మాఘ, ఫాల్గుణ మాసాల్లో శుభకార్యాలు అధికంగా జరుగుతాయి. అయితే.. ఈసారి మార్గశిరంలో ఒకటి, రెండు ముహూర్తాలే ఉండగా.. పుష్యం శూన్య మాసం అవుతుంది. ఇక మాఘంలోనూ ఒక్క మూహూర్తం లేకపోవడం గమనార్హం. గృహ ప్రవేశాలకు అనుకూలమైన రథ సప్తమి, సరస్వతి జన్మదినమైన వసంత పంచమి మహామాఘ్‌గా కీర్తించబడే మాఘ పౌర్ణమి వంటి తిథులూ ఈసారి మూఢంలోనే కలిసిపోయాయి. ఈ నెల 26 నుంచి 2026 ఫిబ్రవరి 17 వరకు దాదాపు మూడు నెలల పాటు శుభకార్యాలకు మంచిరోజులు లేవని తిరుమల పండితులు చెబుతున్నారు. శుక్రమౌఢ్యం వల్ల ఒక్క శుభముహూర్తం కూడా లేదని అన్నారు. శుభకార్యాలతో పాటు గృహ ప్రవేశాలు, విగ్రహ ప్రతిష్ఠాపనలూ వంటివీ నిర్వహించడానికి అవకాశం లేదని సూచించారు. దీంతో దీనికి సంబంధించిన వ్యాపారాలపైనా ప్రభావం పడనుంది.

# ఒకే కుటుంబంలో తీరని విషాదం

### అంతుచిక్కని వ్యాధితో ముగ్గురు బాలల మృతి

### ఘటనతో అప్రమత్తం అయిన అధికార యంత్రాంగం

### గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి పర్యవేక్షణ

**లక్నో,**

ఉత్తరప్రదేశ్ లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తీవ్ర జ్వరంతో బాధ పడుతూ గంటల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన ఆ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపింది. విషయం తెలిసిన వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. నెబువా నౌరంగియా బ్లాక్‌లోని గులార్హియా తోలా గ్రామంలో వరుసగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. వారి మృతికి కారణాలు తెలియరాలేదు. పింటు గౌర్ అనే వ్యక్తి కుమార్తె మంజు(7) వారం క్రితం అనారోగ్యానికి గురైంది. స్థానిక వైద్యుడి వద్ద చికిత్స అందించినప్పటికీ బాలిక కోలుకోలేదు. ఈ క్రమంలో మరో ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. ఆ తర్వాత కొన్ని గంటలకే గౌర్‌కు చెందిన చిన్న కుమార్తె ఖుషి (3), కుమారుడు కృష్ణ (5) కూడా జ్వరంతో మృతి చెందారు. ముగ్గురు చిన్నారుల మృతి నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వీరి మృతికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి.. గ్రామంలోని మిగిలిన పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. దర్యాప్తు అనంతరం పిల్లల మృతికి గల కారణాలు వెలువడతాయన్నారు. ఆరోగ్యశాఖ బృందం ఇప్పటివరకు గ్రామంలో 57 మంది పిల్లలకు మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించినట్లు ఓ అధికారి తెలిపారు. అవసరమైన వారికి మందులు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి గల కారణాలను. నీటి నమూనాలను పరిశీలిస్తున్నారు. అలాగే ఆహార పదార్థాలపైనా ఆరా తీస్తున్నారు.

# కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృత్యువాత

### ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి

### మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన

### మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు

**కర్నూలు,**

కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాకట వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం



సంభవించింది.. రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళుతుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

# రాజధాని భూములపై త్రిసభ్య కమిటీ భేటీ

### ఎంపిక చేసిన ప్లాట్లకు వాస్తు సమస్యలు

### రైతులు కోరితే మరోచోట కేటాయిస్తామన్న మంత్రి పెమ్మసాని

**అమరావతి,**

సీఎం చంద్రబాబు సూచనల మేరకు రాజధాని రైతులపై త్రిసభ్య కమిటీ సమావేశం జరిగిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం రాయపూడి సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని రైతు కమిటీ సభ్యులు, సీఆర్డీఏ అధికారులతో త్రీ మెన్ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. రాజధాని రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 1286 ప్లాట్లకు వీధి పోటు సమస్యలు ఉన్నాయని.. వాస్తు ప్రకారం కొన్ని ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. 156 మంది రైతులకు వాస్తు ఇబ్బందులు ఉన్నాయని



తెలిపారు. ఒక వేళ వాస్తు బాగాలేని రైతులు తమకు వేరే చోట కావాలని చెప్తే కేటాయిస్తారని అన్నారు. రైతులకు పెన్షన్, హెల్త్ కార్డు సమస్యలు ఉన్నాయని.. ఒక నెలలోనే పరిష్కారం అవుతాయని వెల్లడించారు. లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టామన్నారు. అసైన్డ్ ల్యాండ్‌ను మిగిలిన భూములతో సెపరేట్ చేసి క్యాబినెట్‌లో చర్చిస్తామని అన్నారు. ప్రతి రెండు వారాలకు అందరి రైతుల సమస్యలు వింటామని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. అమరావతి రాజధాని రైతుల సమస్యలను త్రి సభ్య కమిటీ ఎప్పటికప్పుడు తెలుసుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. గ్రామ కంఠాల్లో ఇచ్చిన భూములు, జరీబు, నాన్ జరీబు అన్ని భూములపై దృష్టి పెడతామని చెప్పారు. వచ్చే క్యాబినెట్‌లో అసైన్డ్ భూములు, లంక భూములపై చర్చించనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్స్, ఇతర మౌలిక వసతులపై దృష్టి పెట్టామన్నారు. గ్రామకంఠాల్లో ఎవరికైతే ఎ÷–లాట్లు ఇచ్చారో వాటిపై ఉన్న అనుమానాలు నేపథ్యంలో అన్ని వెర్గి÷ చేయమని అధికారులకు చెప్పినట్లు తెలిపారు. లంక భూములు విషయంలో ప్రస్తుతానికి ఇబ్బంది లేదన్నారు. ఆర్ అండ్ బి రోడ్‌లకు సంబంధించి పరిహారం తక్షణం వచ్చేలా సీఆర్డీఏ చూస్తుందన్నారు. ఆర్ అండ్ బి ఇవ్వాల్సిన పరిహారాన్ని సీఆర్డీఏ ముందుగా చెల్లిస్తుందన్నారు. 9 గంటలకు అని సమయం ఇచ్చామనని.. అయితే కొందరు రైతుల అలస్యంగా వచ్చారని తెలిపారు. వచ్చే సమావేశం నాటికి అందరినీ పిలుస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.


# స్మృతి, పలాశ్‌ల వివాహం రద్దంటూ పుకార్లు

### ఒక్క ఎమోజీతో చెక్ పెట్టిన ఇరువురు

### త్వరలోనే పెళ్లి అంటూ కుటుంబ సభ్యుల వెల్లడి

**ముంబై,**

భారత మహిళల జట్టు స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడిన క్రమంలో అనేక పుకార్లు షికారు చేస్తున్నాయి. వీరి వివాహం మొత్తానికే రద్దయ్యిందన్న వార్తలు ప్రచారం సాగాయి. వారు వివాహాన్ని పూర్తిగా రద్దు చేసుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్తలకు స్మృతి–పలాశ్ దిష్టి రక్ష ఎమోజీతో చెక్ పెట్టారు. వారిరువురూ తాజాగా తమ ఇన్‌స్టాగ్రామ్ బయోలో దిష్టి రక్ష ఎమోజీని చేర్చుకున్నారు. దీంతో వారిరువురి మధ్య ఎటువంటి సమస్యలు లేవనే విషయంపై స్పష్టతనిచ్చినట్లైంది. ఇటీవల ఆమె ఇన్‌స్టా ఖాతాలో పెళ్లికి సంబంధించిన పోస్టులు కన్పించకపోవడం నెట్టింట చర్చనీయాంశంగా మారింది. పలాశ్‌తో ఎంగేజ్‌మెంట్‌ను ధ్రువీకరిస్తూ.. ఎంగేజ్‌మెంట్ రింగ్‌ను చూపిస్తూ స్మృతి పోస్టు చేసిన వీడియో ఆమె ఇన్‌స్టాలో కనిపించలేదు. ఇదే వీడియోను స్మృతి స్నేహితురాళ్లు జెమీమా, శ్రేయాంక కూడా సోషల్ మీడియా ఖాతాల నుంచి తొలగించడంతో పలాశ్‌కు, ఆమెకు మధ్య మనస్పర్థలు



వచ్చాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అదే సమయంలో పలాశ్ ముచ్చల్ మరో మహిళతో మంధానను కించపరుస్తూ చాట్ చేసినట్లు ఆరోపిస్తున్న స్క్రీన్‌షాట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దీంతో పలు వదంతులు వ్యాపించాయి. శుక్రవారం పలాశ్ తల్లి అమిత, ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ.. ఇప్పుడు అంతా బాగానే ఉందని, త్వరలో వారిద్దరి వివాహం జరుగుతుందని వివరించారు. 'స్మృతి మంధాన, పలాశ్ ముచ్చల్ ఇద్దరూ ప్రస్తుతం కష్టాల్లో ఉన్నారు. పలాశ్.. స్మృతిని అర్ధాంగిగా ఇంటికి తీసుకురావాలని కలలు కన్నాడు. నేను కూడా వారికి ప్రత్యేకంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసుకున్నా. ఇప్పుడంతా బాగానే ఉంది. వారిద్దరి వివాహం అతిత్వరలో జరుగుతుందని ఆమె అన్నారు. ఈ సమయంలో స్మృతి–పలాశ్ ఇన్‌స్టాలో తమ బయోను అప్‌డేట్ చేయడం గమనార్హం. ఈ ప్రకటనతో ఇక పుకార్లకు తెరపడే అవకాశం ఉందని అభిమానులు ఆశిస్తున్నారు.

# కర్నూలు ప్రమాదంపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

తక్షణ సహాయక చర్యలకు ఆదేశం

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచన

అమరావతి,

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో ముగ్గురికి అత్యవసర వైద్య సహాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతి చెందిన ఐదుగురు కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్టు సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. కర్నూలు జిల్లా రోడ్డు ప్రమాదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరా తీశారు. కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఐదుగురు చనిపోవడం.. మృతుల్లో చిన్నారులు ఉండటంపై విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ప్రయాణికులు ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల భద్రతా ప్రమాణాలపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులకు మరోసారి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపై ప్రయాణికుల నిర్లక్ష్యానికి తావు లేకుండా పర్యవేక్షణ పెంచాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచనలు చేశారు. కర్నూలు రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రులు ఆదేశించారు. ఈ ఘటన జరగడం ఎంతో బాధాకరమని.. మృతుల కుటుంబాలకు మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు సంతాపం తెలిపారు.

# సిపిఎం కార్యకర్త హత్యలో కీలక పరిణామం

### నిందితుడిని పట్టుకునే క్రమంలో పోలీసుల కాల్పులు

### నిందితుడితో పాటు హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలు

### గంజాయి మాఫియా నడపుతున్న మహిళే సూత్రధారిగా గుర్తింపు

నెల్లూరు

:నెల్లూరులో సంచలనం రేపిన పెంచలయ్య హత్య కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. హత్యకేసు నిందితులని పట్టుకునే క్రమంలో నెల్లూరు రూరల్ పోలీసులు కాల్పులు జరపగా ఈ ఘటనలో నిందితుడితో పాటు, హెడ్ కానిస్టేబుల్‌కి కూడా తీవ్రగాయాలయ్యాయి. దీంతో వీరిని వెంటనే జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. నెల్లూరు హౌసింగ్ బోర్డు కాలనీలో పెంచలయ్య అనే వ్యక్తి హత్యకు గురైన సంగతి తెలిసిందే. ముసుగులు ధరించిన దాదాపు తొమ్మిది మంది.. పెంచలయ్య స్కూటీపై వెళ్తుండగా వెంబడించి దారుణంగా హత్య చేశారు. మృతుడు సీపీఎం ఆర్డీటీ కాలనీ శాఖ సభ్యుడు, ప్రజానాట్య మండలి కళాకారుడు. అయితే, ఈ హత్య చేయించింది ఒక మహిళగా తెలుస్తోంది. కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో గంజాయి మాఫియాని నడుపుతున్న అరవ కామాక్షమ్మ అనే మహిళ ఈ హత్యకు ప్రధాన సూత్రధారిగా పోలీసులు భావిస్తున్నారు. కామాక్షమ్మ తొమ్మిది సభ్యుల గంజాయి గ్యాంగ్ తో ఒప్పందం కుదుర్చుకుని పెంచలయ్య హత్యకి పురమాయించినట్టు తెలుస్తోంది. నెల్లూరు నగరంలో రెచ్చిపోతున్న గంజాయి గ్యాంగుల అరాచకాలకు ఇది పరాకాష్టగా నిలుస్తోంది. పెంచలయ్య హత్య విషయం తెలిసిన వెంటనే సీపీఎం నేతలు, కార్యకర్తలు భారీగా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకుని నినాదాలు చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# పత్తి రైతులపై నిబంధనల కత్తి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు చిత్తవుతున్నారు. రైతులు ఆనందంగా తమ పంటలను అమ్ముకున్నా మన్న భరోసాలో లేరు. ధాన్యం ఏదైనా దైన్యంగానే గడుపుతున్నారు. ముఖ్యంగా తెల్లబంగారం పండిస్తున్న రైతులు తెల్లమొహం వేయాల్సి వస్తోంది. పత్తి కొనుగోలులో రైతులకు సిసిఐ నిబంధనలు తీవ్ర ప్రతిబంధకం గా మారాయి.అమెరికా టారిఫ్ యుద్ధం నేపథ్యంలో భారత రైతుల ప్రయోజనాలను ఎట్టిపరిస్థితుల్లో కాపాడి తీరుతానని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ పత్తిపై దిగుమతి సుంకాన్ని 11 శాతం నుంచి సున్నాకు తగ్గించడం రైతుకు చివరి శరాఘాతమైంది. దీని ఫలితంగా అమెరికా, బ్రెజిల్ నుంచి విదేశీ పత్తి వరదలా వచ్చిపడుతుంటే స్వదేశీ పత్తి ధర లేక వెలవెలబోతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కొనుగోళ్ల సమస్యపై పూర్తి అలసత్వం చూపుతున్నాయి. సీసీఐ రెండుసార్లు టెండర్లు పెడితే మిల్లుల యాజమాన్యాలు ఎగ్గొట్టాయి. దాంతో విధిలేక మూడోసారి పిలవాల్సి వచ్చింది. వీటన్నిటి ఫలితంగా సిరులు తెస్తుందనుకున్న తెల్ల బంగారం రైతుల నడ్డి విరుస్తోంది. ఆశలు కోల్పోయిన పత్తి రైతులు పంటలను తగులబెడుతున్నారు. అన్నిరకాలుగా ఆశలు అడుగంటడంతో పత్తి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సి వచ్చింది. ప్రైవేటు వ్యాపారుల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే ప్రేమలో లేశమైనా రైతుల మీద చూపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. పత్తి



విక్రయానికి అనేక ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఇ-క్రాప్‌లో నమోదు నమోదై ఉండాలి. దీంతోపాటు రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద పేరు నమోదు చేసుకోవాలి. సిఎం యాప్, కపాస్ కిసాన్ యాప్‌లో పేర్లు నమోదు చేశాక సమీప కొనుగోలు కేంద్రంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకొని వెళ్లాలి. ఎనిమిది శాతం నుంచి 12 శాతం తేమ ఉంటే మూడు కేజీలు తరుగు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. 12 శాతం మించి తేమ ఉంటే కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల పత్తిని అమ్ముకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎకరాకు ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనాలన్న నిబంధన రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఎకరాకు గరిష్టంగా 12 నుంచి 15 క్వింటాళ్లు దిగుబడి వచ్చే అవకాశం ఉండగా, మొత్తం దిగుబడిలో సగం కొనుగోలు చేస్తే మిగతా పత్తి ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమ శాతం ఎనిమిది నుంచి 12 శాతం వరకు ఉన్నా కనీస మద్దతు ధర రూ.8,110 ఇవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. అంతే కంటే ఎక్కువగా తేమ శాతం ఉంటే కొనుగోలు చేయడం లేదు. ఆరబెట్టి తీసుకురావాలని అధికారులు తెగేసి చెప్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతోపాటు ప్రస్తుతం మంచు కురుస్తున్నందున 15 నుంచి 18 శాతం వరకు తేమ శాతం ఉన్నా అనుమతించాలని రైతులు కోరుతున్నారు. ఆరబెట్టుకునేందుకు తగిన స్థలం లేదని చెప్తున్నారు. పత్తి కొనుగోలుకు కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలనే నిబంధనను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇలా రైతన్నలను అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలతో మభ్య పెట్టడం తప్ప క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోవడం లేదు.. ఏ సాయం అందకపోయినా, సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని, ఆరుగాలం కష్టపడి పంట పండించి అమ్ముదామని మార్కెట్‌కు పోతే కొనేవారు కరువు. దీని ఫలితంగా అన్నదాతలు, మరీ ముఖ్యంగా పత్తి రైతులుచిత్తవుతున్నారు. మద్దతు ధర అస్థిరంగా ఉండటం, ప్రకటించిన ధర కూడా ఇవ్వకపోవడం రైతులపాలిట శాపంగా మారుతున్నది. ఇటు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి, అటు కేంద్రప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి కారణంగా పత్తి రైతు పరిస్థితి అగమ్మగోచరంగా తయారయ్యింది. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ అడుగడుగునా కొర్రీలు వేస్తున్నది. గతేడాది మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 కాగా రైతుకు దక్కింది రూ.5,500 మాత్రమే. అంటే రూ.2,000 కోత కింద పోయింది. ఈ ఏడాది మద్దతు ధర రూ.8,100కు పెంచినట్టు చెప్తున్నప్పటికీ రైతు చేతికి వచ్చేది రూ.6,000 మాత్రమే. సీసీఐ స్వయంగా మద్దతు ధర పూర్తిగా చెల్లించనప్పుడు ప్రైవేటు వ్యాపారి మాత్రం ఎలా చెల్లిస్తాడని రైతులు వాపోతున్నారు. గతంలో పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకల నివారణకు సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో పత్తి కొనుగోళ్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. టెండర్ల పక్రియకు బ్రేకులు పడి పత్తి రైతు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విలవిలలాడుతున్న పత్తి రైతుకు యాప్ రూపంలో మరో గండం వచ్చిపడింది. కపాస్ కిసాన్ యాప్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతామని సీసీఐ షరతు పెట్టింది. చాలామంది రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా రాష్ట్రమంతటా, ముఖ్యంగా పత్తిరైతులు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. దీంతో రిజిస్ట్రేషన్ నుంచి అమ్మకం దాకా సమస్యలు వెన్నాడాయి. యాప్ కనెక్ట్ కాకపోతే ప్రైవే టు వ్యాపారులే గతి అనే పరిస్థితి నెలకొన్నది. ఈలోగా వానలు, వరదలు ముంచెత్తడంతో పత్తిబేళ్లు తడిసి అసలుకే ఎసరు వస్తున్నది. ఇంకోవైపు ఎకరాకు సగటున 13 క్వింటాళ్లు కొంటామన్న సీసీఐ చివరి నిమిషంలో చెప్పాపెట్టకుండా ఎకరాకు 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతుల నెత్తిన పిడుగుపడింది. తేమ శాతం ఎక్కువగా ఉందనో, రంగు మారిందనో ఇష్టారాజ్యంగా ధర చెల్లిస్తున్నారు. ఇప్పుడు 12 శాతం ఉంటేనే నాసిరకం అంటూ ధర తగ్గిస్తున్నారు. పంట దిగుబడి సమయంలో, మార్కెట్‌కు తరలించే సమయంలో వర్షాలు, తుఫానులు రావడం తెలిసిందే. తద్వారా తేమశాతం కొంచెం పెరగడమూ సహజమే. ఈ నేపథ్యంలో రైతు పట్ల కనీస సానుభూతితో వ్యవహరించ కుండా కొర్రీలతో చుక్కలు చూపించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఇతర రాష్ట్రాల్లోనూ యాప్ కారణంగా పత్తి రైతులు యాతనలు పడ్డారు. పంజాబ్ రైతులైతే ఈ యాప్ తమకొద్దని తిరస్కరించారు. ఈ క్రమంలో దేశంలో పత్తి మార్కెట్ తీవ్రమైన కుదుపులు ఎదుర్కోవడం కారణంగా పత్తి పండింఏ రైతులకు శరాఘాతంగా మారింది. దీనిపై కేంద్రం వెంటనే స్పందించి, దేవీయంగా పత్తి రైతులను ప్రోత్సహించాల్సి ఉంది.

## వేగంగా కదులుతున్న దిత్వా తుఫాన్

**చెన్నై,**

ప్రస్తుతం శ్రీలంక తీరప్రాంతం, దాన్ని ఆనుకని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన 'దిత్వా తుఫాను' వేగంగా కదులుతోంది. ఈ వారాంతంలో ఉత్తర తమిళనాడువైపుకి కదులుతోందని, దీంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. రామనాథపురం, తంజావూరు సహా ఐదు దక్షిన తీరప్రాంత, డెల్టా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. తుఫాను మరింత తీవ్రమయ్యే అవకాశం ఉన్నందున ఆర్ఎంసి శుక్రవారం డెల్టా, దాని పరిసర జిల్లాలైన అరియలూర్, కడలూర్‌లకు ఆరెంజ్ అలర్ట్, ఎల్లో అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది.దిత్వా తుఫాను తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్‌కు దగ్గరగా కదులుతుందని , నవంబర్ 29,30 మరియు డిసెంబర్ 1 తేదీల్లో రాయలసీమ, దక్షిణ కోస్తాంధ్రప్రదేశ్‌లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) అంచనా వేసింది. తమిళనాడు విపత్తు ప్రతిస్పందన దళం (టిడిఆర్ఎఫ్) చెందిన 30మంది సిబ్బంది శుక్రవారం తంజావూరుకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. మరో 30మంది టిఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది తిరువారూర్ చేరుకున్నారని అన్నారు. మత్స్యకారులను వేటకు వెళ్లవద్దని తంజావూరు కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు కూడా ఒడ్డుకు తిరిగి వచ్చారని తెలిపారు.

## పిన్నెల్లి సోదరులకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ

**మధ్యంతర బెయిల్‌ను రద్దు చేస్తూ ..లొంగిపోవాలని ఆదేశం**

**రెండు వారాల్లో లొంగిపోవాలని వార్నింగ్**

**న్యూఢిల్లీ,**

పల్నాడు జంట హత్యల కేసులో వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరులకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. వారు దాఖలు చేసిన రెండు పిటిషన్లను కొట్టివేసింది. అంతేకాకుండా మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను అత్యున్నత న్యాయస్థానం రద్దు చేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ఆదేశాలు జారీ చేశారు. హత్య కేసులో పిన్నెల్లి సోదరులకు ముందస్తు బెయిల్‌కు అర్హత లేదని జస్టిస్ సందీప్ మెహతా ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అయితే సరెండర్ కావడానికి కొంత సమయం కావాలని పిన్నెల్లి తరపు లాయర్లు కోర్టును కోరారు. దీంతో సరెండర్ అయ్యేందుకు రెండు వారాల సమయాన్ని న్యాయస్థానం ఇచ్చింది. పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు చెప్పినా... సహకరించలేదని, సాక్షులను బెదిరించారని, సాక్ష్యాలు ట్యాంపర్ చేసే ప్రయత్నం చేశారని రాష్ట్ర ప్రభుత్వం కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఇద్దరిని చంపిన వ్యవహారంలో ముందస్తు బెయిల్ పొందేందుకు పిన్నెల్లి సోదరులకు ఏమాత్రం అర్హత లేదని జస్టిస్ సందీప్ మెహతా వ్యాఖ్యానించారు. వెంటనే అరెస్టు చేయడానికి ఎలాంటి అనుమతులు అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే లొంగిపోవడానికి రెండు వారాలు సమయం ఇవ్వాలని పిన్నెల్లి సోదరుల తరపు న్యాయవాదులు కోరారు. ముందస్తు బెయిల్ విషయంలో లొంగిపోయేందుకు సమయం ఎలా ఇస్తారని జస్టిస్ సందీప్ మెహతా ప్రశ్నించారు. సెక్షన్ 161 కింద నమోదు చేసిన డాక్యుమెంట్లు నిందితులకు ఎలా అందాయని ప్రభుత్వాన్ని జస్టిస్ సందీప్ మెహతా ప్రశ్నించారు. నిందితుల 161 స్టేట్‌మెంట్‌ను పోలీసులు నిందితులకే ఎలా ఇస్తారని జస్టిస్ నిలదీశారు. పోలీసులు కూడా నిందితులకు పూర్తిగా సహకరిస్తున్నట్లు ఉందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై కూడా పూర్తిస్థాయి దర్యాప్తు అవసరం అవుతుందేమోనని కూడా జస్టిస్ సందీప్ మెహతా అన్నారు. 161 స్టేట్‌మెంట్ కూడా తమకు అనుకూలంగా ఉందని, పోలీసుల విచారణలో పూర్తిగా సహకరిస్తున్నారని సుప్రీంకు పిన్నెల్లి సోదరుల తరపు న్యాయవాదులు తెలిపారు.

## దిత్వా తుఫాన్‌తో అప్రమత్తం

**కలెక్టర్లు,ఎస్పీలకు హోంమంత్రి ఆదేశం**

**అమరావతి,**

'దిత్వా' తుపాను నేపథ్యంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ప్రభావం ఎక్కువగా చూపే జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు. శని, ఆదివారాల్లో వచ్చే భారీవర్షాలతో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని సూచించారు. ప్రమాదకరమైన హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని తెలిపారు. జిల్లాలు, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో 'దిత్వా' తుపాన్ ఏర్పడింది. ప్రస్తుతానికి ఇది ట్రింకోమలీకి 80 కి.మీ, పుదుచ్చేరికి 480 కి.మీ, చెన్నైకి 580 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన 6 గంటల్లో 8 కి.మీ వేగంతో తుపాన్ కదిలింది. ఆదివారానికి నైరుతి బంగాళాఖాతం ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరుకునే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. దిత్వా తుపాన్ ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురవనున్నాయి. దిత్వా తుపాన్ ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవనున్నాయి. శని, ఆది, సోమవారాల్లో కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. శనివారం నాడు నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అతి భారీ వర్షాలు.. శ్రీసత్యసాయి, అనంతపురం, కడప, ప్రకాశం, బాపట్ల జిల్లాలకు భారీ వర్ష సూచన ఉంది. ఆదివారం, సోమవారాల్లో కూడా కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

## టీటీడీ జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం అరెస్ట్

**అమరావతి**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) కె. సుబ్రహ్మణ్యంను గురువారం అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు కాంట్రాక్టర్లు, వ్యాపారులు అరెస్ట్ కాగా, టీటీడీకి చెందిన ఓ ఉన్నతాధికారిని అదుపులోకి తీసుకోవడం ఇదే తొలిసారి. ఈ అరెస్టుతో కేసులో మొత్తం నిందితుల సంఖ్య 10కి చేరింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన సిట్, కల్తీ నెయ్యి సరఫరాలో జీఎం సుబ్రహ్మణ్యం పాత్ర ఉందని గుర్తించింది. కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడటంతో పాటు, నాణ్యత లేని నెయ్యి సరఫరాకు ఆయన సహకరించారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. గతంలో నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లను విచారించగా వెల్లడైన వివరాల ఆధారంగా సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అరెస్టు చేసిన అనంతరం సుబ్రహ్మణ్యంను తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన్ను నెల్లూరులోని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు సిట్ అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయన్ను రిమాండ్‌కు తరలించే అవకాశం ఉంది. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఏపీ హైకోర్టు ఆదేశాలతో మొదలైన దర్యాప్తు, సుప్రీం కోర్టు పర్యవేక్షణలో కొనసాగుతోంది.

## విద్యార్థుల మాక్ అసెంబ్లీపై యనమల ప్రశంసలు

**అమరావతి,**

చిన్న పిల్లలైనా చక్కగా అసెంబ్లీ నడిపారంటూ విద్యార్థుల మాక్ అసెంబ్లీపై టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ప్రశంసలు కురిపించారు. వాళ్లను చూసైనా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ప్రజా సమస్యలపై ఎలా వ్యవహరించాలో నేర్చుకోవాలంటూ హితవు పలికారు. ఇప్పటికైనా అసెంబ్లీకి హాజరై ప్రజాసమస్యలపై చర్చించాలని జగన్ కు సూచించారు.ప్రజలకు ప్రతినిధిగా జనం సమస్యలపై బయటకన్నా సభలో మాట్లాడడం వల్ల ప్రయోజనం కలుగుతుందనే విషయాన్ని ఆయన గుర్తించాలన్నారు. లేదంటే త్వరలోనే అర్హత కోల్పోయే పరిస్థితి వస్తుందని జగన్ ను ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాక్ అసెంబ్లీ నడిపిన తీరును యనమల కొనియాడారు. ఎలాంటి బహిష్కరణలకు తావివ్వకుండా, ప్రజా సమస్యలను సభలోనే ప్రస్తావిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని మెచ్చుకున్నారు.

## సొంత ఖర్చులతోనే లోకేశ్ విమాన ప్రయాణాలు

**అమరావతి**

ఏపీ మంత్రి నారా లోకేశ్ విమాన ప్రయాణాలకు ప్రభుత్వ సొమ్మును వినియోగిస్తున్నారంటూ వస్తున్న ఆరోపణలపై టీడీపీ నేతలు స్పష్టతనిచ్చారు. ఆయన తన పర్యటనలన్నింటికీ సొంతంగానే ఖర్చు చేస్తున్నారని, ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పారు. కావాలనే ఓ వర్గం మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని వారు మండిపడ్డారు. జగన్‌కు చెందిన పత్రికలో లోకేశ్ 77 సార్లు హైదరాబాద్‌కు విమానంలో వెళ్లారని, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని కథనం ప్రచురించడాన్ని టీడీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. పెట్టుబడుల సాధన కోసం వెళ్లే అధికారిక పర్యటనలకు సైతం లోకేశ్ తన సొంత డబ్బునే వాడుతున్నారని గుర్తు చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ పార్టీ వ్యవహారాలు చూసే బాధ్యత కూడా ఆయనపై ఉందని, అందుకే తరచూ హైదరాబాద్ వెళ్లాల్సి వస్తోందని వివరించారు. గతంలో జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌కు 15 కిలోమీటర్ల దూరంలోని కార్యక్రమానికి ప్రభుత్వ ఖర్చుతో ప్రత్యేక విమానంలో వెళ్లారని, కానీ లోకేశ్ అలా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయలేదని విమర్శించారు. గతంలో 'చినబాబు చిరుతిండి' అంటూ తప్పుడు వార్తలు రాసినప్పుడే లోకేశ్ పరువు నష్టం దావా వేశారని, అయినా ఆ పత్రిక బుద్ధి మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం

**అమరావతి**

రాజధానిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సాతీరామన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషం. దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదు. నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారు. అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటిది. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలు వస్తున్నాయి. 5 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయం అని నిర్మల అన్నారు.రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. బ్యాంకులన్నీ రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవటం బాధ్యత. బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. 25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్య్రరేఖ నుంచి బయటకు వచ్చారు. ధృతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి.రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి. అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయన్నారు. రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి.కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి.గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి.ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.. ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ఎ÷-లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఇదని గుర్తు చేశారు.రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నానని ఆమె అన్నారు.

## ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పనితీరు అద్భుతం

**అమరావతి**

గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన అమరావతి రాజధాని పనుల్ని ప్రధాని మోదీ పునఃప్రారంభించారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని నిర్మాణానికి 34 వేల ఎకరాలను త్యాగం చేసిన రైతులకు ధన్యవాదాలు. ప్రపంచంలో స్ఫూర్తిదాయకమైన ల్యాండ్ పూలింగ్ విధానంలో భూముల పొందిన ప్రాంతం అమరావతి అని గుర్తు చేశారు. రూ.15 వేల కోట్లను రాజధాని పునర్నిర్మాణానికి కేటాయించారు. రూ.1,334 కోట్లతో బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేయడం సంతోషదాయకం. బ్యాంకులు, బీమా కంపెనీల ఏర్పాటుతో 6,556 మందికి ఉద్యోగాలు కూడా వస్తాయన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పేరిట బ్యాంకులు, ఆర్థిక సంస్థల కోసం అమరావతిలో స్థలం కేటాయించాం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, కెనరాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడీబీఐ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఆప్కాబ్, నాబార్డ్, న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లు వచ్చాయని అన్నారు. సంస్థలన్నీ తమ ప్రధాన కార్యాలయాలను అద్భుతంగా నిర్మించాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ప్రతీ ఇంట్లో మహిళలే ఆర్థిక మంత్రులు. మన దేశానికి కూడా మహిళా ఆర్థిక మంత్రే ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంలో ఆమె అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారు. దేశాన్ని ప్రధాన మంత్రి అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే...ఆర్థికమంత్రి ఆదేస్థాయిలో సహకరిస్తున్నారు. జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ పెరగటంతో పాటు సామాన్యులకూ లబ్ది కలిగిందని బాబు అన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫ్రిజిక్స్ సంస్థ ఓ కాస్మోస్ ప్లానెటోరియం నిర్మాణానికి ఒప్పందం జరిగింది. ప్లానెటోరియం ఏర్పాటు చేసేందుకు అమరావతిలో స్థలం కూడా కేటాయించాం. ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థ, గతంలో విభజన వల్ల జరిగిన నష్టాల నుంచి ఇప్పుడే గాడిన పడుతున్నాం. ఇంకా ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి సాధించగలం అన్న విశ్వాసం మాకు ఉంది. త్వరలోనే సీడ్ యాక్సెస్ రహదారి కూడా పూర్తి అవుతుంది. 2028 కల్లా నిర్మాణాలు పూర్తి అవుతాయి. 7 జాతీయ రహదారులు, రైల్వేలైన్లు అమరావతికి కనెక్టు అవుతాయి. అమరావతి పూర్తిగా గ్రీన్, బ్లూ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. భారతదేశం గర్వపడేలా అమరావతిని నిర్మాణం చేస్తాం. విట్,ఎస్ఆర్ఎం, బిట్స్ పిలానీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు అమరావతికి వచ్చాయి. క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటర్ కూడా ఏర్పాటు చేయబోతున్నాం. ఫైనాన్షియల్ డిస్టిక్ట్ ద్వారా ఆర్థిక లావాదేవీలు పెద్ద ఎత్తున జరిగేలా ప్రణాళిక చేశాం. 2047కి భారత్ అగ్రస్థానంలో ఉంటుంది. అందులో ఏపీది కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆశ వదులుకున్న పోలవరాన్ని మళ్లీ రీస్టక్చర్ చేసేందుకు కేంద్రం సహకరించింది. రూ.400 కోట్లతో కట్టిన డయాఫ్రాం వాల్ ధ్వంసం అయితే మళ్లీ రూ.1,000 కోట్లు ఇచ్చి డయాఫ్రాం వాల్ నిర్మాణం చేసేందుకు నిధులిచ్చారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అలాగే 2028 నాటికి కూడా అమరావతి నిర్మాణాలు పూర్తి అవుతాయి. పరిశ్రమలు రాకుండా పారిపోయిన ఏపీకి మళ్లీ కూటమిపై భరోసాతో పెట్టుబడులు వస్తున్నాయి. రూ.1.37లక్షల కోట్ల పెట్టుబడులతో గూగుల్ విశాఖకు వస్తోంది. ౧ కృష్ణా నదుల నుంచి వేల టీఎంసీల నీళ్లు సముద్రంలో వృధాగా కలుస్తున్నాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలోకి చేరికలు



చిట్యాల : అక్షర కలం ( నవంబర్ 29 )

నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నల్గొండ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మైల నరసింహ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారు గంగపురం భాస్కర్ గౌడ్ మాజీ సర్పంచ్, మునుగోటి లింగయ్య, దేవరకొండ కృష్ణమాచారి, మావిడి సత్యనారాయణ, మావిడి నరసింహ, కొండ లక్ష్మయ్య, మాధగోని శేఖర్ గౌడ్, బొమ్మగాని నరసింహ, మామిడి శీను, గురుజ లింగయ్య, గురుజ నిఖిల్ గౌడ్, లాల్ కృష్ణ, బొమ్మగాని మదార్, కోనేటి రవి, దేశపాక శ్రీరాములు మాధగోని స్వామి, మాధగోని మధు, బొమ్మ గాని సైదులు, రండి నరసింహ వార్డ్ నెంబర్ గంగాపురం నరేందర్, తిరుమల దాస్ సైదులు, పాకాల నరసింహ, గురుజ గణేష్, జంగయ్య కొత్త వెంకన్న, కొత్త భాస్కర్ తదితరులు చేరారు.

## నామినేషన్ల చివరి రోజు అధికారుల అప్రమత్తంగా ఉండాలి....

– జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రాహుల్ రాజ్.....

మెదక్, నవంబర్29(అక్షర కలం):–



గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి దశ నామినేషన్ల స్వీకరణకు శనివారం చివరి రోజు కావడంతో నామినేషన్లు దాఖలు చేసేందుకు అభ్యర్థులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరణకు నామినేషన్ పత్రాలు, హెల్ప్ డెస్క్ లతో సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. కలెక్టర్ క్యాంపస్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు పలు సలహాలు సూచనలు అందించారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరణకు సమయం ఉందని, అభ్యర్థులు నిర్దేశించిన సమయంలోగా నామినేషన్లు వేసుకోవాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు, మార్గదర్శకాలు, రద్దీ నియంత్రణ చర్యలకు అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉంచాలని ఆయన సూచించారు. టెలికాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు ఎంపీడీవోలు ఆర్వోలు ఏఆర్వోలు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచారం చేరవేయడంలో సమాచార శాఖ ఉద్యోగుల పాత్ర కీలకం

సమాచార శాఖ సహాయ సంచాలకు వెంకటేశ్వర్లు

సమాచార శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్

సన్మానించిన జిల్లా కలెక్టర్, కార్యాలయ సిబ్బంది, మీడియా ప్రతినిధులు

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సమాచార శాఖ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తారని సమాచార శాఖ సహాయ సంచాలకు యు. వెంకటేశ్వర్లు అన్నారు. సమాచార శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి పదవీ విరమణ పొందుతున్న జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చిట్టిమల్ల శ్రీనివాస్ పదవీ విరమణ సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ సమాచార శాఖలో చిత్ర ప్రదర్శన ద్వారా ప్రజలను చైతన్యం కల్పించిన సమయం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమల్లోకి వచ్చిన ప్రస్తుత




కాలము వరకు వివిధ దశలలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి తన వంతు కృషిచేసిన సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ను అభినందించారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సూర్యపేట జిల్లా ఉపకార నిర్వాహక సమాచార ఇంజనీరు మల్లేశం, మల్టీజోన్ 2 సూపరింటిండెంట్ ఖాజా మోహియుద్దిన్, విశ్రాంత డిపిఆర్ఓ పివి రావు, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారి నల్గొండ, సూర్యపేట ఉపకార నిర్వాహక సమాచార ఇంజనీర్ కార్యాలయ సిబ్బంది, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, మీడియా ప్రతినిధులు పదవీ విరమణ పొందుతున్న శ్రీనివాసులు ను శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.



## బీఆర్ఎస్ కార్యాలయంలో దీక్షా దివస్ ఉత్సవం

కేసీఆర్ దీక్షా త్యాగం స్వర్ణాక్షర ఘట్టం: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తాం: జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

బీఆర్ఎస్ సిద్ధాంతాలను బలోపేతం చేయాలి: మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు





అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

తెలంగాణ ఉద్యమ నిర్మాత, మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ చారిత్రక దీక్షను స్మరించుకుంటూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి) పార్టీ కార్యాలయంలో శనివారం 'దీక్షా దివస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాయకులు తొలుత విద్యార్థుల అమరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి 'జై తెలంగాణ' నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కె.సి.ఆర్. చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, 'కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో' అనే నినాదంతో 2009 నవంబర్ 29న కె.సి.ఆర్. చేసిన మహోన్నత త్యాగమే తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేసిందని అన్నారు. అప్పటి రాజకీయ పరిస్థితుల్లో ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి చేపట్టిన ఆ దీక్షను ఎప్పటికీ మరువలేమని, ఆ త్యాగం తెలంగాణ చరిత్రలో అక్షరాలా స్వర్ణాక్షరాల్లో నిలిచిపోయే ఘట్టమని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ పాత్ర, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు రవిచంద్ర ముఖ్య సూచనలు చేశారు. జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ, కె.సి.ఆర్. దీక్షా దివస్ కేవలం ఒక ఘటన కాదని, కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు, ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక అని అన్నారు. ఉద్యమంలో 2009లో ప్రజలంతా రోడ్ల మీదకు వచ్చి ఉద్యమించిన విధానాన్ని గుర్తు చేశారు. వలసవాదుల వత్తిడికి తలొగ్గి ప్రకటనను వెనక్కి తీసుకున్న వంచన సందర్భాన్ని తాము ఎన్నటికీ మరువబోమని, ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల పక్షాన నిలబడతామని ఆయన స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గం చూపిన ఈ 'దీక్షా దివస్' ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపే రోజు అని పేర్కొన్నారు. కేసీఆర్ గొప్ప త్యాగం, 'కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో' అన్న నినాదం వెనుక ఉన్న నిజమైన ఉద్యమశక్తి కారణంగానే ఈ రోజు మనకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లభించిందని అన్నారు. ఆయన మరింతగా ప్రసంగిస్తూ, ఈ ఉద్యమ స్ఫూర్తిని, రాష్ట్ర సాధన లక్ష్యాన్ని భావితరాలకు చేరవేసే బాధ్యత మనందరిదీ అని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ సిద్ధాంతాలను, పార్టీ ఆశయాలను క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తల్లో ఉల్లాసం నింపేందుకు వారితో కలిసి ఆటపాటల్లో ఉల్లాసభరితంగా పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, కొత్తగూడెం మున్సిపాలిటీ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, తెలంగాణ ఉద్యమ నాయకుడు దిండిగల రాజేందర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, అధిక సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, మండల అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "భారతీయ సేవా పురస్కారం అందుకున్న జర్నలిస్ట్ జహీర్

హైదరాబాద్: అక్షర కలం

హైదరాబాద్ నగరంలోని ఎఫ్‌టీసీసీఐ స్వర్ణ ఆడిటోరియంలో జరిగిన ఒక ఘనమైన కార్యక్రమంలో, సూర్యాపేట జిల్లా సీనియర్ పాత్రికేయుడు షేక్ జహీర్ భారతీయ సేవా పురస్కారం – 2025" లభించింది. ఈ పురస్కారాన్ని రిథిక ఫౌండేషన్ వారు సామాజిక సేవా రంగంలో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖులకు అందజేస్తూ వారిని గౌరవిస్తున్న సందర్భంలో, జహీర్ ఎంపిక కావడం విశేషం.ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, సామాజిక సేవకులు, విద్యావేత్తలు, పరిశ్రమల ప్రముఖులు పాల్గొన్నారు. వేదికపై ప్రముఖుల మధ్య షేక్ జహీర్ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును స్వీకరించడం ఒక గర్వకారణ క్షణంగా నిలిచింది.జహీర్ తన వృత్తి జీవితంలో దశాబ్దాలుగా ప్రజలకు దగ్గరగా ఉండి, సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, సోషల్ మీడియా ద్వారా కూడా సామాజిక అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. పేదలకు అన్నదాన కార్యక్రమాలు, వృద్ధులకు సహాయం, విద్యార్థులకు మార్గదర్శనం, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ క్రమంలో రితిక ఫౌండేషన్ వారు దేశవ్యాప్తంగా విశిష్ట సేవలందిస్తున్న వ్యక్తులను గుర్తించి పురస్కారాలు అందజేస్తున్నారు. వారిలో సూర్యాపేట జిల్లా నుంచి షేక్ జహీర్ గారు ఎంపిక కావడం గర్వకారణం. ఈ సందర్భంగా షేక్ జహీర్ గారు మాట్లాడుతూ,"ఈ అవార్డు నా వ్యక్తిగత విజయమే కాదు, ఇది నా జిల్లా ప్రజల ప్రేమకు గుర్తు. సమాజం కోసం ఇంకా ఎక్కువ చేయాలని ఈ పురస్కారం నాలో ఉత్సాహం నింపింది. సేవే నా ధ్యేయం, ప్రజల మద్దతే నా బలం" అని అన్నారు.కార్యక్రమానికి హాజరైన సినీ మరియు రాజకీయ ప్రముఖులు జహీర్ గారిని అభినందిస్తూ, ఆయన చేస్తున్న సామాజిక సేవలు అందరికీ ప్రేరణగా నిలుస్తున్నాయని ప్రశంసించారు.భారతీయ సేవా పురస్కారం అందుకున్న సూర్యాపేట సీనియర్ పాత్రికేయుడు షేక్ జహీర్ , సహచర పాత్రికేయులు, ప్రజలు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.సామాజిక సేవా మార్గంలో నిరంతరం ముందుకు సాగుతూ సమాజంలో వెలుగులు నింపే షేక్ జహీర్ గారు, "జర్నలిజం అనేది వృత్తి మాత్రమే కాదు ౹ అది ఒక సేవా యజ్ఞం" అనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తున్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

–ఏకగ్రీవాలను వెంటనే నిలిపివేసి, ప్రోత్సహించే వారిపై చర్యలు తీసుకోవాలి

–జిల్లా కలెక్టర్లకు, రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలి

–హై కోర్ట్ అడ్వకేట్ కంచర్ల నిశాంత్ కుమార్

–రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి వినతి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా, వార్డు సభ్యుడుగా పోటీ చేసే అభ్యర్థులు తప్పుడు ప్రచారం, చట్ట విరుద్ధమైన ప్రబోవాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదినికి, నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఏం పవర్ మెంట్ అండ్ సోషల్ జస్టిస్ చైర్మన్, హైకోర్టు అడ్వకేట్ కంచర్ల నిశాంత్ కుమార్ సాగర్ శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు వెల్లడిస్తూ గ్రామ సమావేశాల రికార్డులు, వ్యక్తుల ఆపిడబిట్ లను క్షుణంగా పరిశీలించాలని ఈసీని కోరారు. అభ్యర్థుల ఉపసంహరణ వివరాలపై నిఘ ఉంచి, ఏకగ్రీవమైన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేయనీ అభ్యర్థుల ఏకగ్రీవాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డబ్బు, బెదిరింపులు ఒత్తిడి చేసి ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలను రద్దుచేయాలన్నారు. పోలీసులు, వీడియోగ్రఫీ ద్వారా ప్రతిష్ట భద్రత కల్పించి, పటిష్టమైన నామినేషన్ల స్వీకరణ చేయాలన్నారు. క్రిమినల్ కేసులు ఉన్న అభ్యర్థులను తొలగించాలి. మధ్యవర్తుల, బ్రోకర్ల, ప్రమేయం లేకుండా పటిష్టమైన చర్యలు చేపపట్టి, రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు వేలం పాటల నివారించడానికి ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా ఈసీకి ఫిర్యాదు చేశారు. సర్పంచ్ పదవి కోసం ప్రబోపాలకు పాల్పడిన,వ్యక్తులపై క్రిమిట్ చర్యలు చేపట్టాలని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా నివారణ చర్యలు చేపట్టి, సంబంధిత ఏరియాలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నికల్లో ప్రజాస్వామ్య ప్రక్రియను రక్షించి, నేరపూరిత, అవకతవక లకు పాల్పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య భవిష్యత్తు, ప్రయోజనాల కోసం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు( ఈసి )కి పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని చెప్పారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచురితమైన, వచ్చిన కథనాల ఆధారాల ఆధారంగా ఎలక్షన్ కమిషన్ కు లిఖితపూర్వకంగా ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కొన్ని జిల్లాలలో ఏకగ్రీవాలు లక్ష నుండి కోటి వరకు బేరాలు జరిగాయని, ఇలాంటి వ్యవస్థను అడ్డుకోవాలని అడ్వకేట్ నిశాంత్ కుమార్ ఆరోపించారు. ఈ సమస్యను రాష్ట్రవ్యాప్తంగా నివారించడానికి ఎన్నికల కమిషన్ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పటిష్టమైన పరిష్కార మార్గం చూపాలన్నారు. ఆర్టికల్ ఏ.73 రాజ్యాంగ సవరణ ను స్వేచ్ఛాయుతమైన,న్యాయమైన విధంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే విధంగా హామీ ఇవ్వాలని ఈసీని కోరారు. అదేవిధంగాఆర్టికల్ బి.14,19(1) (ఏ),19(1)(సి) రాజకీయాలలో సమానత్వం, స్వేచ్ఛ, హక్కులు కల్పించాలి.ఈ విషయాలపై పారదర్శకత పాటించకుంటే ప్రజాస్వామ్య సంక్షోభం ఏర్పడుతుందన్నారు.దోపిడీ నిర్బంధం,ప్రలోభం వంటి అనైతిక వ్యవహారాలపై చట్టపరంగా చర్యలు చేపట్టి, నేరపూరిత అవకతవకలను నిరోధించి, పాల్పడిన వ్యక్తులపై చట్టపర్యమైన చర్యలు చేపట్టి శిక్షించాలన్నారు. నిర్లక్ష్యం వహించిన ఎలక్షన్ కమిషన్ నిర్ణయించిన అధికారులు, వేలంపాటకు సహకరించిన అధికారులకు, డబ్బు చెల్లించిన అభ్యర్థులను, బ్రోకర్లను మధ్యవర్తులపై చట్టపరంగా చర్యలు చేపట్టాలని, ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు, పారదర్శకతను పాటించని అధికారులపై చర్యలు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా ఆయన ఈసీ కి ఫిర్యాదు చేశారు.

## పసుపులేటి శ్రీలత దంపతులు కాంగ్రెస్ లోకి చేరిక



– కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి

క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి

అక్షర కలం/ నేలకొండపల్లి:

నేలకొండపల్లి : నేలకొండపల్లి పట్టణానికి చెందిన సాయిరాం మెడికల్ నిర్వాహకులు పసుపులేటి శ్రీలత – ఉపేందర్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... "కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు గెలుపు గుర్రాలకే అవకాశం ఉంటుంది" అని స్పష్టంచేశారు. అందరూ ఏకతాటిపై పనిచేసి పార్టీ అభ్యర్థిని ఘనవిజయంతో గెలిపించాలని దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మైసా శంకర్, రాంబాబు, దోసపాటి చంద్రశేఖర్, కనమర్లపూడి రమేష్, రాయపూడి నవీన్, ఐతనబోయిన శ్రీను, మన్నే రవి, లక్కమ్ ఏడుకొండలు, కొడాలి గోవిందరావు, వాకా శ్రీనాథ్, రమేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, సుభాన్, వంగవీటి రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో డాక్టర్

**అధికా లాభాల పేరుతో ఉన్నది ఊడ్చివేత**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ఓ డాక్టర్ సర్వం పోగట్టుకున్నాడు. మోసాలను అడ్డుకునేందుకు పోలీసులు ఎన్నో రకాలు చర్యలు తీసుకున్నప్పటికీ సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో దూసుకుపోతున్నారు. ప్రజలను మోసం చేస్తూ భారీగా డబ్బులను కొట్టేస్తున్నారు. తమ మాయ మాటలతో ప్రజల బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను ఈజీగా సొంతం చేసుకుంటున్నారు. యాప్‌లను, కొత్త లింక్‌లను ఓపెన్ చేయొద్దని, ఓటీపీలు చెప్పవద్దని పోలీసులు పదే పదే చెబుతున్నారు. అయినా కూడా సైబర్ నేరగాళ్లు రోజుకో రకం మోసాలకు తెరతీస్తున్నారు. తాజాగా తెలంగాణలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ఓ డాక్టర్..సైబర్ నేరగాళ్ల వలలో పడి పెద్ద మొత్తంలో నగదును పోగుట్టుకున్నాడు. హైదరాబాద్‌కు చెందిన ఓ డాక్టర్‌ను సైబర్ కేటుగాళ్లు ఎంతో ఈజీగా ట్రాప్ చేశారు. పెట్టుబడుల పేరుతో దాదాపు రూ.14 కోట్లను స్వాహా చేశారు. సదరు నేరగాళ్లు డాక్టర్‌ను సోషల్ మీడియా ద్వారా సంప్రదించారు. మోనిక మాధవన్ పేరుతో ఫేస్‌బుక్‌లో డాక్టర్‌కు మెసేజ్ చేశారు. ఆపై నకిలీ ట్రేడింగ్ వెబ్‌సైట్ లింక్ పంపించారు నేరగాళ్లు. చాలా పెద్ద మొత్తంలో లాభాలు వచ్చాయని డాక్టర్‌ను నమ్మించారు. అయితే డబ్బు విత్ డ్రా చేయాలంటే ట్యాక్స్ కట్టాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. మొదట డాక్టర్ దానిని పట్టించుకోకపోవడంతో ట్యాక్స్ పే చేయాల్సిందే అంటూ అతడిపై సైబర్ నేరగాళ్లు తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు. ఇక డబ్బులు భారీగా వస్తాయన్న భ్రమలో డాక్టర్ కూడా వచ్చే డబ్బు కోసం ఉన్న డబ్బును సైబర్ నేరగాళ్లకు సమర్పించుకున్నాడు. తాను ట్యాక్స్ పే చేసినప్పటికీ అవతలి నుంచి ఎలాంటి నగదు రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించాడు. వెంటనే సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన సైబర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాక్టర్‌కు వచ్చిన మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చింది?... ఎవరు పంపారు? అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఏది ఏమైనా సైబర్ నేరగాళ్ల వలలో పడి భారీ మొత్తంలో నగదును పోగుట్టుకోవద్దని ప్రజలకు సైబర్ పోలీసులు మరోసారి హెచ్చరించారు.

కెసిఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

# కొందరు మూర్ఖులు కనిపించడం లేదంటున్నారు

**కెసిఆర్‌ది దొంగదీక్ష అన్న వారికి ఉద్యమం ఏంతెలుసు**

**కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కొందరు మూర్ఖులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లాడుతున్నారని.. అడ్డమైన మాటలు కొందరు మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. సింహం తన గాథను తాను చెప్పుకోకపోతే, వేటగాడు చెప్పే పిట్టకథనే నిజం అనుకుంటారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు. మహాభారతంలో పాండవులు హీరోలు.. విలన్లు కౌరవులు అని.. అలాగే రామాయణంలో హీరో శ్రీరాముడు... విలన్ రావణుడని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కథలో హీరో ఉన్నాడు... శకునులు, మారీచులు ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు అని చెప్పుకొచ్చారు. సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న కేసీఆర్ నినాదం సునామీ సృష్టించిందన్నారు. కేసీఆర్ దీక్ష విఫలం కావాలని చాలా మంది ప్రయత్నం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ అనే పదాన్ని ఎవరూ తుడిచివేయలేరని స్పష్టం చేశారు. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు. ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైఎలక్షన్స్‌కు రావాలంటూ సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి సవాల్ విసిరారు. సోనియా గాంధీని బలిదేవత అన్నది ఇప్పుడున్న ముఖ్యమంత్రి అని గుర్తుచేశారు. సోనియా గాంధీకి అసెంబ్లీలో ధన్యవాదాలు తెలిపిన సంస్కారి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ దొంగ దీక్ష అయితే ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విరమించమని చెప్పిందని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకుందామని దీక్షా దివస్ సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ హీరోలను విలన్లుగా చిత్రీకరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం మీద కుట్ర జరిగిందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను బాంబులు పెట్టి కూల్చివేసే ప్రయత్నం జరిగిందన్నారు. గులాంల ఎగురులాట కొంత కాలమే... వచ్చే కాలమంతా గులాబీలదే అంటూ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# రజాధాని రైతుల నుంచి డబ్బులు డిమాండ్

**సిఆర్‌డిఎ అధికారులతీరుపై మండిపడ్డ సిఎం**

**కఠిన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరిక**

**మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్లు**

**మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు**

**అమరావతి అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 3 ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని రైతులంతా ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. వారు జెఎసిగా ఏర్పడి ప్రభుత్వంతో సంప్రదింపులకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈమేరకు సీఎం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్ఠి సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కిందకు రావాలని, జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం. ఈ అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం అని చంద్రబాబు చెప్పారు.. రాజధాని రైతుల నుంచి ఎవరైనా సిబ్బంది డబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలి. ఈ విషయంలో తొలుత కొంత గ్యాప్ ఉంది. నాతో సమావేశమైన అనంతరం రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలను వారికి వివరించానని అన్నారు. అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు. ఇది మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్. రాజధాని పరిసర ప్రాంతాల్లో లేఅవుట్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం అన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం అని సీఎం చంద్రబాబు తెలిపారు. రైతులకు సంబంధించిన ప్రతి పనికి సిఆర్‌డిఎ అధికారులు డబ్బులు డిమాండ్ చేయడంపై విచారణ చేయిస్తాం అన్నారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూమిని త్యాగం చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తారా అని మండిపడ్డారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం.. ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది నాటికి అమరావతి నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది.. రాజధాని ప్రాంతంలో కాకుండా మిగిలిన ప్రాంతాల్లో లేఔట్స్ కి త్వరలోనే అనుమతి ఇస్తాం.. క్యాపిటల్ గెయిన్సు కు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉందన్నారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించాం.. కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది.. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తాం.. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం.. త్వరలోనే ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తామని సూచించారు.

# కోల్ ఇండియా కబడ్డీ పోటీల లీగ్ కమ్ నాకౌట్ రెండవ రోజు





**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**

సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియం, రుద్రంపూర్ నందు తేదీ. 28 నవంబర్ నుండి ప్రారంభమయ్యాయి. నవంబర్29 రెండవ రోజు కూడా కబడ్డీ పోటీలు కూడా అత్యాధునిక వసతులతో సింథటిక్ కోర్ట్ లపై లైవ్ టెలికాస్ట్ స్క్రీన్ బోర్డ్ లను అమర్చి నిర్వహించడం జరిగింది ఈరోజు మ్యాచులను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు జిఎం (పర్సనల్) వెల్ఫేర్ %ఙ% సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్ నిన్న ప్రారంభమైన మ్యాచ్ లని కొనసాగిస్తూ, మ్యాచ్లను తిలకించడం జరిగింది. కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియా నందు నిర్వహించుటకు అవకాశం ఇచ్చిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ క్రీడాకారులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ క్రీడాలో పాల్గొనాలని అన్నారు.రెండవ రోజు మ్యాచ్ వివరాలు మొదటి మ్యాచ్ డబల్యూ.సి.ఎల్ (35) వీఎస్ బి.సి.సి.ఎల్ (13) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో డబల్యూ.సి.ఎల్ (35) పాయింట్స్ తో గెలుపొందింది.రెండవ మ్యాచ్ ఎం.సి.ఎల్ (22) విఎస్ ఈ.సి.ఎల్ (49) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో ఈ.సి.ఎల్ (49) పాయింట్స్ తో గెలుపొందింది.మూడవ మ్యాచ్ ఎన్.సి.ఎల్ (33) వీఎస్ ఎస్.ఈ.సి.ఎల్ (44) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో ఎస్.ఈ.సి.ఎల్ (44) పాయింట్స్ తో గెలుపొందింది.నాలుగవ మ్యాచ్ సి.సి.ఎల్ (22) విఎస్ బి.సి.సి.ఎల్ (44) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో బి.సి.సి.ఎల్ (44) పాయింట్స్ తో గెలుపొందింది.ఐదవ మ్యాచ్ డబల్యూ.సి.ఎల్ (54) వీఎస్ ఎస్.సి.సి.ఎల్ - సింగరేణి (24) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో డబల్యూ.సి.ఎల్(54) పాయింట్స్ తో గెలుపొందింది.ఆరవ మ్యాచ్ ఎన్.సి.ఎల్ (42) వీఎస్ ఎం.సి.ఎల్ (23) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో ఎన్.సి.ఎల్ (42) పాయింట్స్ తో గెలుపొందింది.30 ఆదివారం ఉదయం మొదటి సెమీఫైనల్ డబ్ల్యుసిఎల్ వీఎస్ ఎన్.సి.ఎల్ రెండవ సెమీఫైనల్ ఎస్.ఈ.సి.ఎల్ వీఎస్ ఎస్. సి.సి.ఎల్ కు జరుగునని, ఈ మ్యాచ్లలో గెలుపొందిన కబడ్డీ టీంలకు మధ్యాహ్నం ఫైనల్ మ్యాచ్ జరుగుతాయని అనంతరం పోటీలలో గెలిచిన టీం వారికి బహుమతులను సంస్థ ఉన్నతాధికారులతో బహుకరించడం జరుగునని కావున ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, అధికారులు యూనియన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా జిఎం పత్రికా ప్రకటనలు భాగంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ఙ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఎస్ఓ టు జిఎం జి.వి.కోటి రెడ్డి, డిజిఎం (పర్సనల్) లు జీ.వి. మోహన్ రావు, కేసా నారాయణ రావు, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్,కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎ.ఉపేంద్ర బాబు, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ మేనేజర్ కే.సునీల్ కుమార్, సూపర్వైజర్ లు, పర్సనల్, ఎస్%ఙ%పిసి, ఈ%ఙ%ఎం, సివిల్ శాఖల సిబ్బంధి, 8 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాటలు వట్టి బూటకం

**-సర్పంచ్ కు నామినేషన్లు ప్రారంభమైనప్పటికీ, బీసీల పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధి ఏది.?**

**-కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న 42 శాతం కోట ఎక్కడ.?**

**-బిసి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, తక్షణమే రాజీనామా చేయాలి**

**-ఆరు వేల సర్పంచ్ స్థానాలు బీసీలవే.. జనరల్ స్థానాల్లో కూడా బీసీలు బరిలో నిలవాలి**

**-బీసీ విద్యార్థి జేఏసీ అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్**

**గాడిదకు బ్యానర్లు కట్టి నిరసన ప్రదర్శన**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో బిసి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, తక్షణమే మీ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గాడిదలకు బ్యానర్లు కట్టి నిరసన ప్రదర్శన నిర్వహించారు. బీసీ విద్యార్థి జేఏసీ అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు చట్టబద్ధంగా ఇస్తామన్నా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోగా, బీసీలను నమ్మించడానికి తమ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం నుండి 60 శాతం వరకు జనరల్ స్థానాల్లో కూడా అవకాశం కల్పిస్తామని కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్రకటించాయని, కానీ ఆచరణలో అమలు చేయడానికి కనీస కసరత్తు కూడా చేయడం లేదని ఆయన ఆరోపించారు. బీసీలకు నిజంగానే రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు బీసీల పైన చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం గతంలో తెచ్చిన జీవో నెంబర్ 9 ద్వారా బీసీలకు రాష్ట్ర వ్యాప్తంగా 5300 సర్పంచు స్థానాలను అన్ని జిల్లాలలో, వివిధ గ్రామాలను బీసీ లకు రిజర్వేషన్ చేసిందని, కనీసం ఈ ప్రతిపదిక అయిన బీసీలకు అవకాశం కల్పిస్తామని ఏ పార్టీ ప్రకటించడం లేదని, దీనిని బట్టి చూస్తే రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేయడానికి ప్రకటనలు గుప్పిస్తారు తప్ప ఆచరణలో మాత్రం శూన్యమని ఆయన అన్నారు. అగ్రకుల రాజకీయ పార్టీల మోసాన్ని బీసీలు గ్రహించి బీసీలకు చట్టబద్ధంగా రావలసిన ఆరువేల గ్రామపంచాయతీలు బీసీల వేనని, జనరల్ కోట అంటే అగ్రకులాలకు రిజర్వేషన్ కాదని, బీసీ రిజర్వేషన్లను గండి కొట్టి బీసీ రిజర్వేషన్లకు రావలసిన గ్రామ సర్పంచ్ స్థానాలను జనరల్ గా మార్చరని, అందుకే జనరల్ స్థానాలు కూడా బీసీలు కైవసం చేసుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా జనరల్ స్థానాలలో సర్పంచులుగా బీసీలు ఎన్నికల బరిలో నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. జనరల్ స్థానాలలో నిలబడిన బీసీలను గెలిపించుకునే బాధ్యత బీసీ సమాజం తీసుకుంటుందని, బీసీల రాజ్యాధికారానికి సర్పంచుల సీటే ప్రతిపదిక కావాలని ఆయన కోరారు. ఎన్నికల షెడ్యూల్ తో సంబంధం లేకుండా బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని, అందులో భాగంగా ఈ విధంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు చిలకరాజు సతీష్‌కుమార్, మార్గం సతీష్‌కుమార్, కన్వీనర్ కర్నాటి యాదగిరి, పట్టణ చైర్మన్, పుట్ట వెంకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి గజ్జి అజయ్ కుమార్ యాదవ్, జాయింట్ సెక్రటరీలు అనంత నాగరాజు గౌడ్, గడగోజు విజయ్, చెన్నోజు రాజు, ముదిరాజ్ సంఘం నాయకుడు దొడ్డు కృష్ణమూర్తి, యువజన సంఘం నాయకులు కొంపల్లి రామన్న గౌడ్, పాల్గొన్నారు.



# ఎన్నికల నేపథ్యంలో పులిమడుగు గ్రామాన్ని సందర్శించిన మంచిర్యాల డిసిపి భాస్కర్.

**మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 29**

**అక్షర కలం ప్రతినిధి:-**



మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమడుగు గ్రామంలో పోలింగ్ బూత్ లను శనివారం పరిశీలించిన మంచిర్యాల డిసిపి భాస్కర్. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున బందోబస్తు, పులిమడుగు గ్రామంలో పోలింగ్ బూత్ లను తనిఖీ చేసి విద్యుత్ సరఫరా ప్రహరి గోడ పోలింగ్ బూత్ కు ఇరువైపులా ఉన్నటువంటి ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామంలోని యువకులతో మాట్లాడి అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనీ, ఎన్నికల సమయంలో ప్రజలు, యువకులు ఎలాంటి గొడవలకు పాల్పడరాదని, ఎన్నికల సమయంలో నమోదైన కేసుల విషయంలో ప్రభుత్వం చాలా తీవ్రమైన చర్యలు తీసుకుంటుందని పులిమడుగు ప్రజలందరికీ తెలిపారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఎలాంటి గొడవలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ కు, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డికీ ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూరొ బ్బంది పాల్గొన్నారు.

# రూట్స్ ఆఫ్ జాయ్ పుస్తక ఆవిష్కరణ

**కార్మెల్ పాఠశాల ఉపాధ్యాయురాలికి అపూర్వ గౌరవం**





**అక్షర కలం, మందమర్రి నవంబర్ 29:**

కార్మెల్ ఉన్నత పాఠశాలలో 22 సంవత్సరాలు ఉపాధ్యాయురాలుగా సేవలు అందించి వేలాది మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన ఓఎం మేరీ రాసిన అక్షర పదాలను పుస్తకంగా ఆవిష్కరించి రచయిత్రి కావాలి అనుకున్న ఆమె చిరకాల స్వప్నాన్ని నెరవేర్చేందుకు కార్మెల్ అకాడమీ వేదికగా పూర్వ విద్యార్థులు తమ సహకారం అందించి అపూర్వ గౌరవం అందించారు. పట్టణంలోని పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఓఎం మేరీ రచించిన రూట్స్ ఆఫ్ జాయ్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి అకాడమీ ఫాదర్ జీవిఆర్ రెక్స్, థామస్ నిలయాని, జోసఫ్ కున్నత్, పూర్వ ఉపాధ్యాయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓఎం మేరీ మాట్లాడుతూ, రెండు సంవత్సరాలు రచించిన కథను పుస్తక రూపంలో అచ్చు వేయాలని పూర్వ విద్యార్థురాలు రజితకు తెలుపగా, మోహన్, వినయ్ రాజేంద్రప్రసాద్ ల సహకారంతో 300 పుస్తకాలు అచ్చు అయ్యాయని తెలిపారు. ఈ పుస్తకంలో కుటుంబ విలువలను, ప్రేమ అభిమానాలను తెలియజేస్తూ, 12 అధ్యాయాలుగా విభజించి జీవితంలో ఆనందానికి మూలాలు కుటుంబం నుండి లభిస్తాయనే ముఖ్య అంశంతో పొందుపరిచినట్టు ఆమె వెల్లడించారు. కుటుంబం బాగుంటే సమాజంతో పాటు దేశం, ప్రపంచం బాగుంటుందని తెలిపారు. ఈ పుస్తక ఆవిష్కరణ విజయవంతానికి సహాయ సహకారాలు అందించిన కార్మెల్ అకాడమీ ఫాదర్ జెవిఆర్ రెక్స్ కు పూర్వ విద్యార్థుల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

**అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం**

**ఫేక్ కాల్స్ ఎత్తి సమాచారం ఇవ్వరాదు**

**అనుమానం ఉటే 1930కు ఫిర్యాదు చేయాలి**

**ప్రజలను అప్రమత్తం చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి,**

డిజిటల్ అరెస్ట్ పేరుతో దేశవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త రకం సైబర్ మోసాల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ యూనిట్ తాజాగా ప్రజలకు ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. ఇలాంటి మోసాలు హైదరాబాద్‌లో కూడా విస్తరిస్తున్నాయి. నకిలీ పోలీస్, సీబీఐ, ఈడీ, కస్టమ్స్, లేదా కోరియర్ కంపెనీల అధికారులుగా నటిస్తూ కాల్ చేసే మోసగాళ్లు, మనీ లాండరింగ్, టెర్రరిజం, నార్కోటిక్స్ కేసులు, ట్రాఫికింగ్ వంటి తీవ్ర నేరాల్లో కేసులు నమోదయ్యాయని చెప్పి ప్రజలను భయపెట్టి డబ్బు లాక్కోవడం ఈ స్కాం కీలక లక్ష్యంగా పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి కాల్స్ ద్వారా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. బాధితులకు వీడియో కాల్ లేదా ఫోన్ ద్వారా అరెస్ట్ చేస్తున్నాం అని నటిస్తూ, ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని, వారెంట్లు జారీ అయ్యాయని నమ్మించి మోసం చేస్తారని హెచ్చరించారు. మోసగాళ్లు తమ కుట్రను బలపరచేందుకు నకిలీ వారెంట్లు, లేఖలు వంటి కట్టుకథల డాక్యుమెంట్లు తయారు చేసి పంపిస్తారు. అనుమానం లేకుండా ఉండేందుకు కుటుంబ ప్రతిష్టకు హాని కలుగుతుందని చెప్పి ఒత్తిడి పెంచుతారు. కేసు నుండి బయటపడాలంటే భారీ మొత్తం డబ్బు సేకరించి సుప్రీం కోర్టుకు డిపాజిట్ చేయాలి అని చెప్పి వెంటనే ట్రాన్స్ఫర్ చేయిస్తారు. కుటుంబ సభ్యులకు చెప్పొద్దని హెచ్చరిస్తూ సోషల్ ఇంజినీరింగ్ పద్ధతులను వినియోగిస్తారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇస్తోంది.. డిజిటల్ అరెస్ట్ అనే దాంట్లో ఏమీ లేదు. నిజమైన పోలీసులు ఎప్పుడూ ఫోన్, లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయరు. కాలర్ స్పూఫ్ చేయబడవచ్చు కాబట్టి ఏ అధికారిక కాల్ వచ్చినా వెంటనే నమ్మేయకూడదు. పాన్, ఆధార్, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచకూడదు. అనుమానం వచ్చిన వెంటనే కాల్‌ను కట్ చేసి, కాలర్ ఇచ్చిన నంబర్లకు తిరిగి కాల్ చేయకుండా, స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ప్రభుత్వ అధికారిక హెల్ప్‌లైన్‌ద్వారా మాత్రమే ధృవీకరించాలి. మెసేజ్లు, స్క్రీన్‌షాట్లు, కాల్ లాగ్స్ వంటి సాక్ష్యాలను భద్రపరచడం కూడా చాలా ముఖ్యమని అధికారులు తెలిపారు. ఇలాంటి మోసాలు ఎదురైనపుడు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయాలని లేదా ఫిర్యాదు చేయాలని సూచించారు. తాజా అప్డేట్ల కోసం హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ అధికారిక సోషల్ మీడియా పేజీలను,ఖాతాలను ఫాలో కావాలని చెప్పారు. డిజిటల్ ప్రపంచం వేగంగా మారుతున్న కొద్దీ మోసగాళ్ల పద్ధతులు కూడా అధునాతనంగా మారుతున్నాయి. ఒక్క ఫోన్ కాల్, ఒక్క మెసేజ్ కూడా భారీ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# మరికల్, సర్పంచ్ ,వార్డ్ మెంబర్ల నామినేషన్ల క్లస్టర్ వివరాలు - మరికల్ ఎంపీడీవో పృథ్వీరాజ్,

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,29)



మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీడీవో పృథ్వీరాజ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 సందర్భంగా మరికల్ మండల పరిధిలో సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు పదవులకు నామినేషన్ స్వీకరించడానికి ఆరు క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన సూచించారు.

నామినేషన్ క్లస్టర్ వివరాలు:

1)మరికల్ పట్టణ కేంద్రానికి మరికల్ క్లస్టర్ గా ఉంటుంది,

2) అప్పంపల్లి, పసుపుల, ఇబ్రహీంపట్నం, గ్రామాలకు పసుపుల క్లస్టర్ కేంద్రంగా ఉంటుంది,

3) జిన్నారం, చిత్తనూరు, ఎక్లాస్పూర్, గ్రామాలకు జిన్నారం క్లస్టర్ గా ఉంటుంది. .4)తీలేరు ,పెద్ద చింతకుంట ,వెంకటాపూర్ గ్రామాలకు తీలేరు క్లస్టర్ కేంద్రంగా ఉంటుంది,

5)మాధవరం ,పల్లె గడ్డ, పూసలపాడు, రాకుండా, గ్రామాలకు మాధ్వార్ క్లస్టర్ కేంద్రంగా ఉంటుంది ,

6)కన్మనూర్, బుడ్డగాని తండా, ఎలిగండ్ల, గ్రామాలకు కన్మనూర్ క్లస్టర్ కేంద్రంగా ఉంటుందని తెలియజేశారు.

ఎన్నికల షెడ్యూలు

నామినేషన్ల స్వీకరణ 30- 11- 2025 ,నుండి 2- 12 -2025 వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని సూచించారు. నామినేషన్ పత్రాల పరిశీలన తేదీ 3, 12, 2025, సాయంత్రం ఐదు గంటల వరకు జరుగును. చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితా విడుదల తేదీ 3, 12, 2025 ,సాయంత్రం ఐదు గంటల తర్వాత తెలియపరచబడును. ఆపిల్ స్వీకరణకు చివరి తేదీ 4, 12 ,2025 సాయంత్రం ఐదు గంటల వరకు ఉండును. నామినేషన్ ఉపసంహరణ తేదీ 6, 12 ,2025, మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉండును. పోటీలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితా ప్రకటన తేదీ 6 ,12 ,2025 మధ్యాహ్నం మూడు గంటలకు, ప్రదర్శించబడుతుందని ఆయన తెలిపారు. ఇట్టి విషయాన్ని మరికల్ మండల కేంద్రంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల స్థానిక పంచాయతీ ఎన్నికల్లో భాగస్వాములుగా ఉండేవారు గమనించి పాటించాలని కోరారు.

# హుస్నాబాద్ లో డిసెంబర్ 3న సిఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్బంగా సభ స్థలాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 29 :



డిసెంబర్ 3 వ తేదీన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా అక్కన్న పేట రోడ్డు వద్ద బహిరంగ సభ స్థలాన్ని శనివారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సభకు వచ్చిన ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని సభ ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటివరకు చేసిన అభివృద్ధి భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి హుస్నాబాద్ నియోజకవర్గంలో డిసెంబర్ మూడవ తేదీన పర్యటిస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని ఈ ప్రాంత ఆకాంక్షలు ఇతర సమస్యలు నెరవేర్చే విధంగా ఈ పర్యటన ఉంటుందని మంత్రి పొన్నం అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ నాలుగు జిల్లాలకు కేంద్రంగా ఉందని హుస్నాబాద్ ప్రాంతాన్ని విద్యా, వైద్యం, పారిశ్రామికీకరణ, ఉపాధి అవకాశాలు కల్పన,ఇరిగేషన్ ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి పాటు కేబినెట్ మంత్రులు అంతా వస్తున్నారని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలంతా బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. వీరితో రాష్ట్ర హౌస్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్, ఎం.డి హసన్, అక్కు శ్రీనివాస్, శ్రీధర్ ఉన్నారు.

# ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 29:

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు -2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ (టిజిఆర్ఎసి) సంచాలకులు, అదనపు జనరల్ సంచాలకులు, ఎన్నికల సాధారణ పరిశీలకులు పి మనోహర్, ఎన్నికల ఖర్చుల పరిశీలకులు ఈ రాజేశ్వర్ లతో కలిసి నోడల్ అధికారులు, సహాయ ఖర్చుల పరిశీలకులు, ప్రత్యేక బృందాల అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగుతున్న ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందం, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది నియమించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజలను ప్రలోభ పెట్టే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అభ్యర్థుల ప్రచారంలో వినియోగించే ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం జారీ చేసిన ధరల పట్టికను అనుసరించి లెక్కించాలని తెలిపారు. 5 వేల జనాభా కంటే అధికంగా ఉన్న సర్పంచ్ స్థానానికి 2 లక్షల 50వేల రూపాయలు, 5 వేల జనాభా కంటే తక్కువగా ఉంటే 1 లక్ష 50 వేల రూపాయలను, వార్డు సభ్యుల స్థానానికి 5 వేల జనాభా కంటే ఎక్కువగా ఉంటే 50వేల రూపాయలు, 5 వేల జనాభా కంటే తక్కువగా ఉంటే 30 వేల రూపాయలను ప్రచార వ్యయ పరిమితి విధించడం జరిగిందని



తెలిపారు. అభ్యర్థులు బ్యాంకు ఖాతా కలిగి ఉన్నట్లయితే సదరు శాఖలో నూతన కరెంట్ ఖాతాను తెరిచి వినియోగించుకోవచ్చని, ఇతర బ్యాంకు శాఖలలో అయితే నూతన ఖాతా తెరిచి వినియోగించాలని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నిర్దిష్ట నమూనాలో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలు ప్రతి రోజు నమోదు చేయాలని, సహాయ ఖర్చుల పరిశీలకులు ఖర్చుల వివరాలను పరిశీలించాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు అధికారుల సంఖ్య ఎక్కువగా అవసరం ఉంటుందని, అసెంబ్లీ ఎన్నికలకు సమానంగా ఎన్నికల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసేంత వరకు జిల్లాలోని బెల్ట్ షాపులను మూసి ఉంచాలని, అభ్యర్థుల ప్రచార అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఖర్చుల పరిశీలకులు, నోడల్ అధికారులు, ప్రత్యేక బృందాల అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎలాంటి పొరపాటులకు తావివ్వకుండా విధులు నిర్వర్తించాలి

**గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి రవి నాయక్ అన్నారు. సూర్యాపేట జిల్లాకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన ఆయన శనివారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్,**

సూర్యాపేట అక్షరకలం





జిల్లా వ్యయ పరిశీలకులు హుస్సేన్ తో కలిసి గ్రామపంచాయతీ ఎన్నికలపై ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి ఎక్స్పెండిచర్ బృందాలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ రవి నాయక్ ఐఏఎస్ మాట్లాడుతూ ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎఫ్ టి విధులు కేటాయించిన సిబ్బంది ఎన్నికల కమిషన్ రూల్స్ పాటిస్తూ బాధ్యతయుతంగా ఖచ్చితమైన సమాచారాన్ని మాత్రమే ఇవ్వాలని సహాయక వ్యయ పరిశీలకులు ఎన్నికలలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని ఏ రోజు నివేదికలు ఆ రోజే పంపించాలని నివేదికలు ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితంగా ఉండాలని చెప్పారు. ఎన్నికల నివేదికల సమర్పణ ఎన్నికల విధుల నిర్వహణలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు మండలానికి ఒక బృందం చొప్పున ఉండాలని సమావేశాలు, మీటింగుల్లో పిఎస్ సిస్టం తో సహా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రతిదీ వీడియోగ్రఫీ చేయించాలని అన్నారు. ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి బృందాలు తనిఖీల సందర్భంగా పదివేల రూపాయలకు మించి ఆర్టికల్స్ తీసుకువెళ్తున్న, 50 వేలకు నుంచి నగదును తీసుకువెళ్లే వారి వాహనాలను సీజ్ చేయాలని సీజ్ అనంతరము సీజ్ చేసినట్లుగా ఎంపీడీవో కార్యాలయం తో పాటు మరొక కాపీని సీజ్ కాబడిన వారికి అప్పగించాలన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండ విధులు నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అధికారులు సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీ చేయు అభ్యర్థులు ఏదైనా నగదు, ఆర్టికల్స్, లిక్కర్స్ తరలిస్తే అట్టి ఎక్స్పెండిచరును వారి ఖాతాలో జమ చేయాలని, ప్రతి ఏఈఓ ఏ రోజు నివేదిక ఆ రోజు సాయంత్రం ఐదు గంటలకల్లా నోడల్ ఆఫీసర్ కి సమర్పించాలని ప్రతిదీ రేట్ చార్ట్ ప్రకారం ఖర్చులను అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలని, లోకల్ ప్రింటింగ్ ప్రెస్ మీద నిఘా ఉంచాలని ఏ ఈ ఓ లు ఎంపీడీవోలతో కలిసి సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీ చేయు అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, వీడియో సర్వే లైన్స్ సిబ్బంది వీడియో ఫుటేజ్ ఎంపీడీవో కు సమర్పించి అట్టి ఫుటేజీని కంప్యూటర్ హార్డ్ డిస్క్, పెన్ డ్రైవ్ లో సేవ్ చేసుకోవాలని, గ్రామాలలో లిక్కర్ తరలించే అభ్యర్థులను గుర్తించి అట్టి లిక్కర్ ను సీజ్ చేసి అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని అభ్యర్థి వ్యయము కంటే ఎక్కువగా ఖర్చు చేసినచో అట్టి అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించటం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా సక్రమంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చి విజయవంతంగా ఎన్నికలు పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు.తదుపరి వ్యయ పరిశీలకులు బి.హుస్సేన్ మాట్లాడుతూ ఏఈఓ లు వారి కేటాయించిన మండలాలలోకి వెళ్లి ఎంపీడీవోలతో కలిసి వారికి కేటాయించిన గ్రామపంచాయతీలను తనిఖీ చేసి ఎటువంటి నగదు, వస్తువులు, లిక్కర్, పేపర్ పాంప్లెట్లు దొరికిన వాటిని సిజ్ చేసి అభ్యర్థి ఖాతాలో వెయ్యాలని బాధ్యతాయుతంగా తప్పులు లేకుండా విధులు నిర్వహించాలని అన్నారు. ఇట్టి సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, డి సి ఓ పి ప్రవీణ్ కుమార్, జిల్లా ఫారెస్ట్ అధికారి సతీష్, జోనల్ ఆఫీసర్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ ఆదేశాలతో ఫుట్పాత్ ఆక్రమణల తొలగింపు

**ఫుట్ పాత్ ఆక్రమణల్లో అధికారుల పాత్ర ఎంత ?**

**అధికారం ఉందనే ధీమాతో ఆక్రమణలు**

**తరచూ ప్రమాదాలకు నిలయాలు**

**ఆక్రమణదారులే మరొకరికి అద్దెకు ఇచ్చి అక్రమార్జన.**

అక్షర కలం/ సత్తుపల్లి

సత్తుపల్లి పట్టణంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఫుట్పాత్ ఆక్రమణలను కల్లూరు ఆర్డీవో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశాల మేరకు సత్తుపల్లి మున్సిపల్ అధికారులు తొలగించారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో సత్తుపల్లి సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ జి.రాజేష్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న అక్రమణల గురించి సత్తుపల్లి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. సంవత్సర కాలంగా మున్సిపల్ అధికారులు ఆక్రమణదారుల ను తొలగించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆర్టిఐ ద్వారా సంబంధిత శాఖల నుండి సమాచారం తీసుకున్న సత్తుపల్లి పోస్టల్ డివిజన్ ఇన్స్పెక్టర్ జి. రాజేష్ ఆధ్వర్యంలో పోస్టల్ సిబ్బందితో కలిసి శనివారం నాడు కల్లూరు ఆర్డీఓ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ను స్వయంగా కలుసుకొని ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఫుట్ పాత్ ఆక్రమణలను వెంటనే తొలగించవలసిందిగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఫుట్ పాత్ లు ఆక్రమించుకుని వ్యాపారం చేసుకునే కొందరిని తొలగించి మరి కొందరి పట్ల మెతక వైఖరి చూపడం ఏమిటి అని సత్తుపల్లి పట్టణంలో తొలగించబడిన చిరువ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆక్రమణదారుల్లో కొందరు పట్టణానికి చెందిన కొందరు విలేకరులు కూడా ఉన్నారని చర్చించుకుంటున్నారు. పంచాయతీ, గ్రామపంచాయతీ, నగర పంచాయతీ స్థాయి నుండి నేడు మున్సిపాలిటీగా కొనసాగుతున్న సత్తుపల్లి పట్టణంలో ఫుట్పాత్ ల ఆక్రమణల పరంపర కొనసాగుతూనే ఉంది. ఉదాహరణకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ కి ఇరువైపులా ఆర్టీసీ కాంప్లెక్స్ లను నిర్మించి టెండర్ ప్రాతిపదికన అద్దెల కు ఇవ్వడం జరిగింది. దానిని వారే మళ్లీ రెన్యువల్ చేయించుకుని కొనసాగుతున్నారు. అందులో తప్పిదం ఏమీ లేదు. కానీ అద్దెల



కు తీసుకున్న వ్యాపారస్తులు ఒక అడుగు ముందుకు వేసి ఫుట్పాత్ లపై ఆయా చిరు వ్యాపారస్తులకు నెలకు ఇంత అని ఒప్పందం కుదుర్చుకుని దుకాణదారులు చెల్లించే నెలసరి అద్దె ఫుట్పాత్ వ్యాపారస్తుల నుంచి వస్తున్న అద్దెల నుంచే కావడం గమనార్హం. పంచాయతీ గా ఉన్న సత్తుపల్లిలో దివంగత సర్పంచ్ కోటగిరి మురళి కృష్ణారావు ఉన్న సమయంలో ఆక్రమణలు లేవని చేప్పటంలో అతిశయోక్తి లేదు. కాలక్రమేణా ఫుట్ పాత్ ఆక్రమణలు అవినీతి అంతులేకుండా పోయిందనేది ప్రజల అభిప్రాయం. పాదచారులు నడవడానికి వినియోగించడాని కి దోహద పడవలసిన ఫుట్పాత్లపై పాదచారులు కొందరు గొడవలకు దిగిన సందర్భాలు లేకపోలేదు. పట్టణంలోని వెంగళరావు నగర్ కాలనీ నుంచి హనుమాన్ నగర్ బ్రిడ్జి వరకు ఫుట్పాత్లపై వ్యాపారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఫుట్ పాత్ లపై వ్యాపారం అంటే చిరు వ్యాపారులు సంపన్నులు కాదు. బడుగు బలహీన వెనుకబడిన వర్గాల పేద మధ్యతరగతి వారు అధికంగా ఉన్నారు. నియోజకవర్గానికి కేంద్రం కనుక వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వస్తూపోతూ కొనుగోలు చేస్తుంటారు.స్థానిక బస్టాండ్ సెంటర్ బాలాజీ థియేటర్ సెంటర్ రింగ్ సెంటర్ లోని కొంతమంది చిరువ్యాపారుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన సంఘటనలు లేకపోలేదు. ఇక పోతే ఇటీవల కాలంలో ఫుట్పాత్లపై నిర్వహిస్తున్న ఇడ్లీ బండి వద్ద టిఫిన్ తీసుకెళ్తూ నాసిరకం తో నిర్మించిన డివైడర్ అంచు పగిలి ఒక వ్యక్తి లారీ క్రిందపడి విగత జీవుడై న సంగతి తెలిసిందే. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో బయటి ప్రపంచానికి తెలియని సంఘటనలు కోకొల్లలు. ఇవన్నీ సంబంధిత మున్సిపాలిటీ అధికారులు కనుసన్నల్లోనే జరుగుతున్నాయని ప్రచారం లేకపోలేదు.ఇదిలా ఉండగా కేవలం ఇందులో ఒక మునిసిపాలిటీ అధికారులనే పాత్రధారులుగా చెప్పటం సరికాదు మరి నగరం నడిబొడ్డున ఇంత జరుగుతున్నా సంబంధిత ఆర్ అండ్ బి అధికారుల మౌనం వెనుక మతలబు ఏంటని పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు.పురపాలక సంఘం ఆర్ అండ్ బి మరియు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఇదంతా జరుగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకే సంబంధిత అధికారులు అధికార యంత్రాంగం దృష్టి సారించి జరిగిన ఘటనలను మరచి మున్ముందు తీసుకోవాల్సిన వాటిపై దృష్టి సారించాలని ప్రజలు విశ్లేషకులు పరిశీలకులుఅభిప్రాయపడుతున్నారు. లేనిచో మున్ముందు జరుగు మరెన్నో పరిణామాలకు పై వారందరితో పాటు పాలకులు సైతం బాధ్యత వహించాల్సి వస్తుంది.



# కొల్చారం మండలంలో స్థానిక సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటాం.....

## - కొల్చారం మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు హరీష్...





**కొల్చారం, నవంబర్ 29(అక్షర కలం):-**

కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలలో చేపట్టిన పనులను ప్రజలకు వివరిస్తూ అత్యంత గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటామని కొల్చారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పంతులు హరీష్ పటేల్ తెలిపారు. స్థానిక సంస్థల సర్పంచుల ఎన్నికల సన్నాక సమావేశం మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని అంకుశం గెస్ట్ హౌస్ లో బిజెపి మండల అధ్యక్షుడు ఘనాపూర్ హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించచారు. ఈ సమావేశంలో గత పది సంవత్సరాలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలోని జరిగిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడగాలని తీర్మానించారు. స్మశాన వాటికలు ,రైతుబంధు వేదికలు, డంపుయార్డు, జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో ఏర్పడిన సిసి రోడ్లు, నిరుపేద రైతులకు కిసాన్ సమ్మన్ నిధి, రైతులకు యూరియా పైన సబ్సిడీ, స్వచ్ఛభారత్ కింద ట్రాక్టర్లు, మహిళలకు ఉజ్వల యోజన కింద గ్యాస్ సిలిండర్, గ్రామాలను కలుపుతూ జాతీయ రహదారులు, పల్లె ప్రకృతి వనాలు, గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఉచిత రేషన్, జాతీయ ఉపాధి హామీ పథకం, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కార్యక్రమాలు ఉన్నాయి అని తెలియజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించి ఈరోజు బీసీలను కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా 42 శాతానికి చట్టబద్ధత కల్పిస్తానని విస్మరించి ఈరోజు కేవలం 17 శాతానికి మాత్రమే పరిమితం చేసిందని, తులం బంగారం, 2500 మహిళా ఇస్తానని మోసం చేసిందని, రైతు భరోసా కింద 15000 ఇస్తానని రైతులను మోసం చేసిందని, ఇలా చెప్పుకుంటూ పోతే 420 హామీలను ఇచ్చి అన్ని వర్గాలను మోసం చేసిందని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ నుంచి యువకులకు అవకాశం ఇచ్చి రాబోయే ఎన్నికల్లో కొల్చారం మండలంలో అత్యధిక గ్రామపంచాయతీలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ప్రజలు విజ్ఞతగా ఆలోచించి గ్రామాలను అభివృద్ధిపరిచే భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గుండు నాని ,పల్లె రవికాంత్ ,చిటుకుల యాదగిరి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు, బీజేవైఎం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుందాం

. ప్రతీస్తానం నుంచి నామినేషన్లు దాఖలు చేయండి

. ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టండి

. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

. సర్దుబాట్లు, పొత్తులపై చర్చలు జరుగుతున్నాయి

. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

. నాలుగు మండలాల ముఖ్యకార్యకర్తల సమావేశంలో దిశా, నిర్ధేశం చేసిన కూనంనేని






**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**

నియోజకవర్గంలో రెండో, మూడోదఫా జరగనున్న సర్పంచ్, వార్డుసభ్యుల ఎన్నికలలో సమిష్టి కృషితో సర్పంచి స్థానాలను కైవసం చేసుకోవడానికి సిపిఐ శ్రేణులు సమాయత్తం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం టౌన్ల ముఖ్య కార్యకర్తలతో జరిగిన సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా, నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సిట్టింగ్ స్థానాలను పదిలం చేసుకోవడంతోపాటు మరిన్ని స్థానాలు గెలుసుకునేందుకు కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి, విజయానికి ప్రతీ కార్యకర్త ప్రజాక్షేత్రానికి పరిమితంకావాలన్నారు. ప్రతీ స్థానం నుంచి పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలి అని ఆదేశించారు. నామినేషన్ దాఖలు చేసిన వెంటనే ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో మనం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, అందించిన సంక్షేమపథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.ఎన్నికల సందర్భంగా ఇతర పార్టీలతో సర్దుబాట్లు, పొత్తులపై చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, బలమున్న ప్రతీచోటా పోటీచేసేందుకు సిద్ధం కావాలని కూనంనేని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, భూక్యా దస్రు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన నాగార్జున సాగర్ టూ శ్రీశైలం లాంచ్ ప్రయాణం

**అక్షర కలం నాగార్జునసాగర్:**

**కృష్ణా నదిలో లాహిరి లాహిరిలో**

**నాగార్జున సాగర్ టూ శ్రీశైలం లాంచ్ ప్రయాణాన్ని ప్రారంభం..**

**సాయంత్రానికి శ్రీశైలం చేరుకోనున్న లాంచ్..**

**దర్శనం అనంతరం రేపు మళ్లీ తిరిగి సాగర్ కు చేరుకొనున్న లాంచ్..**

**టూరిస్టులతో బయలుదేరిన పల్గుణ లాంచ్..**

నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలానికి లాంచీ ప్రయాణం ప్రారంభమైంది. శనివారం ఉదయం తెలంగాణ పర్యాటక శాఖ జీఎం మాన్వి, లాంచీ స్టేషన్ మేనేజర్ హరి జెండా ఊపి పడవ ప్రయాణాన్ని ప్రారంభించారు కృష్ణా నదిలో జల విహారానికి తెలంగాణ పర్యాటక శాఖ సిద్ధమైంది. ఈ మేరకు ప్రయాణికుల కోసం టూర్ ప్యాకేజీలను అందుబాటులోకి తెచ్చారు. నవంబర్ 29 నుంచి ఈ యాత్ర ప్రారంభించారు. నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ టూ శ్రీశైలం లాంచ్ ప్రయాణాన్ని ప్రారంభమైంది. సాయంత్రానికి లాంచ్ శ్రీశైలం చేరుకోనుంది. దర్శనం అనంతరం రేపు మళ్లీ లాంచ్ తిరిగి సాగర్ కు చేరుకొనుంది. టూరిస్టులతో పల్గుణ లాంచ్ బయలుదేరింది. కృష్ణమ్మ పరవళ్లు%ౌ% మరోవైపు చుట్టూ కొండలు%ౌ% ఇంకొంచెం ముందుకు వెళితే నలమల్ల అడవి అందాలు%ౌ% ఒకటి కాదు ఎన్నో ప్రకృతి అందాలు. అదే సమయంలో, నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచ్ చేయవచ్చు. ఇందుకోసం తెలంగాణ టూరిజం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది.నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు టూర్ ప్యాకేజీ అందుబాటులో ఉంటుంది.కృష్ణానదిలో లాంచీ ప్రయాణానికి తెలంగాణ






టూరిజం శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. నేటి నుంచి "నాగార్జునసాగర్ టు శ్రీశైలం" లాంచీ ప్రయాణం ప్రారంభం అయింది. కృష్ణానది ఒడిలో.. నల్లమల్ల కొండల పచ్చని ప్రకృతి మధ్యన సాగే "నాగార్జునసాగర్ టు శ్రీశైలం" లాంచీ ప్రయాణం కోసం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసింది. నాగార్జునసాగర్ నుంచి లాంచీలో శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు.. ఒకవైపు వెళ్లేవారికి పెద్దలకు 2,000 రూపాయలు.. పిల్లలకు 1,600 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.

**శ్రీశైలం వరకూ....**

అలాగే సాగర్ నుంచి లాంచీలో శ్రీశైలం వెళ్లి తిరిగి అదే లాంచీలో మరుసటి రోజు సాగర్ రావడానికి పెద్దలకు 3,250 రూపాయలు, పిల్లలకు 2,600 రూపాయలుగా టికెట్లను కేటాయించారు. లాంచీ ప్రయాణంలో మధ్యాహ్నం భోజనం సౌకర్యం లాంచీలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని పర్యాటక రంగ సంస్థ అధికారులు తెలిపారు. కృష్ణా నదిలో ప్రయాణం ఆహ్లాదకరంగా సాగుతుందని తెలిపారు. ఆసక్తి గల ఉన్న వారు ముందుగా పర్యాటక రంగ సంస్థ వెబ్ సైట్ ద్వారా కానీ, నేరుగా అక్కడకు వచ్చి బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

# సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి: - న్యాయమూర్తి సాయి మనోజ్.




**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 29)**

తేది: 29.11.2025 శనివారం నారాయణపేట పట్టణంలోని బోరం బావి తగ్గారా ఉన్న వృద్ధాశ్రమం మరియు బాలసదనం హోమ్స్ ను ప్రిన్సిపాల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ న్యాయమూర్తి బి.సాయి మనోజ్ గారు అకస్మాత్తుగా తనకి చేశారు. ఈ సందర్భంగా అందరు హోమ్స్ లో ఉన్నారా ఆజరు పట్టికను పరిశీలించారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి అన్నారు. తదుపరి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హోమ్ లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వృద్ధులకి మరియు చిల్డ్రన్స్ కి ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా సంబంధిత అధికారికి వెంబడే తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టరు లను, సీసీటీవీ పోటేగినిలను, మూమెంట్ రిజిస్టట్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు చూశారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్, గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ చూసారు, బెడ్ చీట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్ మరియు ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ చూసారు ఏలాంటి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బ%శీ%దులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచాలన్నారు. సొంత బంధువులు గాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా తమ అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చదువులు ఆరాదీశారు. తదుపరి సిబ్బందితో మాట్లాడుతూ చలికాలం గనుక అన్ని విధాల 24 హౌర్స్ అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఇంటి వాళ్ళ మాదిరి చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి శ్రీ.బి.సాయి మనోజ్ గారు మరియు చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్ అధికారులు పాల్గొన్నారు.

# బుజ్జగించే ప్రయత్నాలు...

**కొల్చారం,నవంబర్29 ( అక్షర కలం):-**

గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రావటముతో, గ్రామ పరిపాలన చేసేందుకు ఇన్ని రోజులుగా ఎదురు చూస్తున్న నాయకులు సర్పంచిగా నేనంటే నేనంటూ ఇప్పటికే ప్రచారం చేసుకుంటు న్నారు. ఆశావాహులు ఎవరిని మందలిం చిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగుతామని వార్డు సభ్యుడైతే నాకెందుకంటూ ఊసడిం చుకుంటున్నారు. ఆయా రాజకీయ పార్టీల అధినాయకులు బుజ్జగింపులు చేస్తూ ఒకరిని ఒప్పించి మరొకరిని అభ్యర్థిగా నిలి పేందుకు కసరత్తు చేస్తున్నారు. కొల్చారం మండలం లోని 21 పంచాయతీలు,ఉన్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్, పార్టీల నుంచి పోటీకి ఉవ్విల్లూరు తున్నారు. నాకు సర్పంచ్ పదవికి పోటీ చేసే అవకాశం ఇస్తే ఎంతైనా ఖర్చు చేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో పంచాయతీలో ఒక్కో పార్టీ నుంచి ముగ్గురు, లేదా నలుగురు, వ్యక్తులు పోటీపడుతున్నారు. కొన్ని గ్రామాల్లో అన్ని పార్టీల నాయకులు గ్రామస్తులు సమావేశాలే ఈసారి మన గ్రామానికి ఏ పార్టీ నుంచైనా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ అవకాశం ఇస్తే మిగతా సభ్యులు పోటీ నుంచి తప్పుకునే ఒప్పందాలు చేసుకుంటున్నారు. నోటిఫికే షన్ రావడంతో కొద్ది గా ఆశావాహుల్లో ఆందోళన పెరిగింది. పోటీ అభ్యర్థులు ఎక్కువ ఉన్నచోట ఈ ఒక్కసారి వార్డు సభ్యునిగా పోటీ చేయండంటూ బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నరు. సర్పంచ్ అభ్యర్థిగా పోటీకి నిర్ణయించుకున్న వారు ససేమీర అంటున్నారు. వార్డు సభ్యుడాగా పోటీ చేసి ఏమి చేయాలి గెలిచిన సమావేశాలకి పరిమితం కాదా అంటూ వాక్యానిస్తు న్నారు. ఈసారి కూడా ఉపసర్పంచ్ పదవికి ముఖ్య నాయకుల చుట్టూ తిరుగుతున్న సర్పంచ్ అభ్యర్థులు కూడా చెక్ పవర్ జాయింట్ గా పెట్టడంతో పదవిపై మక్కువ చూపుతూ కొందరు వార్డు సభ్యులకు కూడా సై అంటున్నారు. అది కూడా తనకు ఉపసర్పంచ్ పదవి ఇస్తేనే పోటీలో ఉంటానని మొగ్గు చూపుతున్నారు. ద్వితీయ స్థాయి నాయకత్వం వారంతా వార్డులో గెలిచి ఉపసర్పంచ్ పదవిని దక్కిం చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వారంతా ఇప్పటినుంచి ఆయా వార్డుల్లో ఒకటికి రెండు మార్లు ఓటర్లను కలిసి మన వార్డులో ఆప్యాయతను ప్రద ర్శిస్తున్నారు. ఈ రెండు మండలాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలు ప్రకటించగానే, అభ్యర్థుల ఎంపికై నాయకులు ఇప్పటి నుంచే కసరత్తు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఒక అడుగు ముందు లోనే ఉందని చెప్పొచ్చు. నోటిఫికే షన్ రావడముతో అన్ని పార్టీ ల ముఖ్య నాయకులు సర్పంచ్ అభ్యర్థులను సిద్ధం చేస్తున్నారు..




# ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ తప్పని సరి:

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.





**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 29)**

ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి అని, కానీ వృత్తి రీత్యా చేసిన సేవలే గుర్తుండి పోతాయని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సీ పీ వో యోగానంద్ పదవి విరమణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒక సంవత్సరం నుంచి సిపిఓ తో కలిసి తాను పని చేయడం జరిగిందని, నారాయణపేట లాంటి రిమోట్ జిల్లాలో పని చేసేందుకు చాలా మంది అధికారులు కొంత సంశయిస్థుంటారని కానీ ఎంతో ఒత్తిడితో ముఖ్య ప్రణాళిక శాఖలో సీ పీ వో గా యోగానంద్ పాజిటివ్ తో పని చేశారని ఆమె తెలిపారు. ప్రణాళిక శాఖలో చాలా హెడ్ డిపార్మెంట్ ల అకౌంట్స్ ఉంటాయని వాటిని చెక్ చేయడం, నిధుల మంజూరు, అభివృద్ధి పనుల వివరాలు, ఇలా ఎన్నో సవాళ్ల తో కూడుకున్న ఉద్యోగం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన కుల గణన సర్వే ను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడంలో సీపీవో యోగానంద్ చూపిన చొరవ మరువ లేనిదని ఆమె కొనియాడారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను పూర్తి గణాంకాలతో తయారు చేసి ఇవ్వడంలోనూ ప్రణాళిక శాఖ పనితీరు ప్రశంసనీయం అని చెప్పారు. అయితే సీపీఓ పదవి విరమణకు చివరి సంవత్సరంలో ముఖ్య మంత్రి జిల్లాలో పని చేయడం ఎప్పటికీ గుర్తు ఉండిపోతుంది అన్నారు. 36 సంవత్సరాల పాటు సేవలు అందించిన సీపీవో తన శేష జీవితాన్ని కుటుంబంతో కలిసి సంతోషంగా గడపాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ.. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగంలో చేరిన రోజే పదవి విరమణ తేది కూడా తెలుస్తుందని చెప్పారు. కానీ ఒత్తిడితో కూడిన ప్రణాళిక శాఖలో సుదీర్ఘకాలం పని చేయడం గొప్ప విషయం అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు ప్రణాళిక శాఖతో ముడి పడి ఉంటాయని ఆయన తెలిపారు. సీ పీ వో యోగానంద్ తో తాను కలిసి పని చేసింది 3 నెలలే అయినా ఉద్యోగ రీత్యా ఆయన చూపిన శ్రద్ధ, నిబద్ధత అందరికీ గుర్తు ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్ పదవి విరమణ పొందిన సీపీవో యోగానంద్ ను అతని భార్యను శాలువా, పూలమాలతో సత్కరించారు. డిఆర్డిఏ మొగులప్ప,డీపీఆర్ ఓ రషీద్,బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, ఏవో శ్రీధర్, జయసుధ, డిప్యూటీ సీపీవో శ్రీదేవి, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు విరమణ పొందిన సీపీవో యోగానంద్ ను శాలువా తో సన్మానించారు.

# డిసెంబర్ 2న దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు

**జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 29:**



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 2న జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులకు జూనియర్స్ (18 సంవత్సరాల లోపు బాల బాలికలకు వేరువేరుగా), సీనియర్స్ (18 సంవత్సరాల నుండి 54 సంవత్సరాల వరకు మహిళలు, పురుషులకు వేరువేరుగా) విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆటల పోటీలలో పాల్గొనదలచిన దివ్యాంగులు సదరం, యుడిఐడి, ఆధార్ కార్డులను తీసుకొని డిసెంబర్ 2వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరుకావాలని, మొదటి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అంధులకు రన్నింగ్, షార్ట్ పుట్, చెస్, బధిరులకు రన్నింగ్, షార్ట్ పుట్, జావెలిన్ త్రో, శారీరక దివ్యాంగులకు షార్ట్ పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, బుద్ధి మాంద్యం దివ్యాంగులకు రన్నింగ్, షార్ట్ పుట్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇతర వివరాలకు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# కఠినంగా వ్యవహరించాలి ..ఎస్పీ రోహిత్ రాజు




**అక్షర కలం /భద్రాచలం**

జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఓటర్లను నగదు,మద్యం మరియు ఇతర వస్తువులతో ప్రలోభ పెట్టే వారిపై ఎన్నికల నియమావళి ఉల్లంఘున కింద కేసులు నమోదు చేసి,చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు.నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ర్యాలీలు,సభలు మరియు ఇతర ప్రచార కార్యక్రమాలకు సంభందించి ప్రజాప్రతినిధులు,అభ్యర్థులు కచ్చితంగా సంభంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలను గమనిస్తూ ఉండాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు.సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా నిత్యం ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని కోరారు.వర్టికల్స్ వారీగా పోలీసు అధికారులు,సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.బ్లూ కోల్ట్స్,పెట్రోలింగ్ వాహనాలతో రోడ్లపై సంచరిస్తూ నేరాల నిరోధనకు కృషి చేయాలని ఆయన సూచించారు.

# జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించిన కలెక్టర్ హైమావతి

**అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 29**




: సిద్దిపేట జిల్లా శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హైమావతి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కన్సల్టేటివ్ కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రగతి, సబ్సిడీ, రుణాలు ఇతర అంశాలపై బ్యాంకర్లకు, అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో సెప్టెంబర్ 2025 నాటికి 167 బ్యాంకుల పరిధిలో డిపాజిట్ 5835.37 కోట్లు, అడ్వాన్స్ 11728.5, బిజినెస్ 17563.87 కోట్ల రూపాయల వ్యాపారం ద్వారా సిడి రేషియో 200.99 ప్రగతిని సాధించామని, అదేవిధంగా డిపాజిట్ మొబిలైజేషన్ కొరకు చర్యలు చేపట్టడం జరుగుతుందని అధికారులు వివరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లాను ప్రగతిలో ముందంజలో నిలిచేలా లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని, వ్యవసాయ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని పంట రుణాలపై ప్రగతిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. వ్యాపార రంగాలకు మాత్రమే కాకుండా విశ్వవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ రంగానికి కూడా అధిక ప్రాధాన్యతనిచ్చి రుణాలు, ప్రోత్సాహకాలను అందిస్తూ రైతులకు సహకరించాలని అన్నారు. జిల్లాలోని దాదాపు 150 మహిళా సంఘాలకు సంబంధించిన పెండింగ్ లను క్లియర్ చేయాలని, ఎస్పీఏ, పియం ఎఫ్ఎంబిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. హుస్నాబాద్ లో మహిళాసంఘాలకు నాబార్డ్ ద్వారా రుణాలు ఇప్పించి, ఆర్థికంగా, సాంకేతికంగా సహకరించి మహిళలను గొప్ప వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి శిక్షణను ఇవ్వాలని తెలిపారు. డిసెంబర్ లో రబి సీజన్లో రైతులకు అండగా ఉండాలని, బ్యాంకుల ప్రగతిని ఆన్ లైన్ లో నమోదు చేసేలా చూడాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో బ్యాంకులు వారి పనితీరును మెరుగు పరుచుకోవాలని, ప్రతి బ్యాంక్ వారీగా నివేదికను సిద్ధం చేసి ప్రగతిలో వెనుకబడిన బ్యాంకుల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎల్డియం హరిబాబు, యూపిఐ ఆర్ ఎచ్ శ్రీనివాస్, రిజర్వ్ బ్యాంక్ ఏజిఎం,ఎల్డిఓ రెహమాన్, నాబార్డ్ డిడిఎం నికిల్, టిజిబి ఆర్ఎం ఉదయ్ కిరణ్ బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం భోజనం అందించాలి .. ఐటిడిఏ పి ఓ,బి.రాహుల్



**అక్షర కలం/భద్రాచలం**



గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు వారి ఆరోగ్య పరిరక్షణతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా భోజనం అందించి వారి చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడవలసిన బాధ్యత హెచ్ఎం ఉపాధ్యాయులపై ఉందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శనివారం నాడు దుమ్ముగూడెం మండలంలోని కే రేగుబల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల మరియు కే గంగోలు, కొంగ వాగు గుంపు జిపిఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆశ్రమ పాఠశాలలోని పరిసరాలు మరియు వంటగది సామాన్లు నిలువ చేసే స్టోర్ రూమ్, డార్మెటరీ, డైనింగ్ హాల్, పిల్లలకు వండిన ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని లకు చదువుతోపాటు మెనూ ప్రకారం మంచి పౌష్టికరమైన ఆహారం అందించాలని, ఆశ్రమ పాఠశాలలో వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించాలని, వంట చేసిన తర్వాత విద్యార్థినిలకు సరఫరా చేసేముందు ఉపాధ్యాయులు మరియు పనిచేసే సిబ్బంది తిన్న తర్వాతనే వారికి వడ్డించాలని అన్నారు. విద్యార్థినిలు ఉపాధ్యాయులకు చెప్పకుండా ఎవరు ఇష్టం వచ్చినట్టు బయటకు వెళ్లకూడదని, ఖాళీ సమయాలలో కెరీర్ గైడెన్స్ కి సంబంధించిన చార్టులు పరిశీలించి భవిష్యత్తులో మీరు ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో ఇప్పటినుంచే ప్రిపేర్ కావాలని విద్యార్థినిలకు సూచించారు.అనంతరం జిపిఎస్ పాఠశాలలను పరిశీలించి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు పిల్లలు ఏ విధముగా రాస్తున్నది చదువుతున్నది వారి ద్వారా బోర్డుపై రాయించి వాటికి సంబంధించిన పదముల అర్థాలను అడిగి తెలుసుకున్నారు. జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికల విద్యాభ్యాసం పునాది నుండి పటిష్టంగా ఉంచడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా వెనుకబడ్డ పిల్లలను గుర్తించి వారు వర్క్ బుక్ లోని అంశాలు పదములు కూడికలు తీసివేతలు సక్రమంగా చేసేలా తర్ఫీదు ఇవ్వాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగుబల్లి పాఠశాల హెచ్ఎం సావిత్రి, వార్డెన్ పార్వతి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల రాస్తారోకో, ర్యాలీ :

**(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్ 29,)**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు కంచన్బాగ్ ఎస్ ఐ అయ్యప్ప మాల వేసుకున్నందుకు పోలీసులు అయ్యప్ప మాలలు వేసుకోవద్దని హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి ఇచ్చిన మెమో వెనక్కి తీసుకోవాలి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యప్ప స్వాములకు క్షమాపణ చెప్పాలని ఈ రాజ్యంలో అందరూ సమానమేనని హిందువులకు ఒకరకమైన నియమాలు వేరే వారికి ఒక రకమైన నియమాలు ఉండేటట్టు చూడడం రాజ్యాంగ వ్యతిరేకమని మరికల్లో పెద్ద ఎత్తున రాస్తారోకో ర్యాలీ చేయడం జరిగింది. ఈ రాస్తారోకోలో మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గుగులోత్ కిషోర్ నాయక్

**అక్షర కలం /భద్రాచలం**



భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, పాయం ఆశీస్సులతో, సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన గుగులోత్ కిషోర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాలు మరియు అనుబంధ సంస్థల ఉమ్మడి అభ్యర్థిగా, గ్రామ పెద్దలతో, అభిమానులతో, గిరిజన సంప్రదాయ నృత్యాలతో అందరినీ ఆశ్చర్యపరిచే విధంగా భారీ ర్యాలీగా సారపాక పంచాయతీ కార్యాలయానికి వెళ్లి శనివారం నాడు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది, సర్పంచ్ అభ్యర్థి గా బరిలోకి దిగిన గుగులోత్ కిషోర్ నాయక్, ఇంతటి భారీ జనసంద్రంతో గెలుపే లక్ష్యంగా బయలుదేరిన కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు పై గ్రామంలో సర్వత్రా ఉత్కంఠ చర్చ జరుగుతోంది అంటున్న కొందరు స్థానిక రాజకీయ విశ్లేషకులు. కాంగ్రెస్ అభ్యర్థిగా గుగులోత్ కిషోర్ నాయక్ మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్ గా సారపాక ప్రజలు ఆశీర్వదించి నన్ను గెలిపిస్తే, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అతి తక్కువ సమయంలోనే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన శక్తివంచన లేకుండా పేద ప్రజల పక్షాన నిలబడి వారికి కావలసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో చేపట్టారని, గత ప్రభుత్వం ఎన్నో సంవత్సరాలుగా పట్టించుకోని మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలో వారికి కావలసిన అన్ని మౌలిక వసతుల సదుపాయాలను సమకూరుస్తూ వారిని కూడా అభివృద్ధి పదంలో నడుపుతున్న ఘనత మన ఎమ్మెల్యేకే దక్కుతుందని అన్నారు, అదేవిధంగా మన పంచాయతీలో గత పదకొండు సంవత్సరాలుగా ఇటువంటి స్థానిక ఎన్నికలు జరగలేదని, కాబట్టి చాలా వరకు పనులు పూర్తిస్థాయిలో తుది దశకు చేరలేదని, ప్రజలు నన్ను గెలిపించిన వెంటనే, అభివృద్ధి బాటలో నిలిచిపోయిన పనులన్నీ తప్పక పూర్తి చేస్తానని, గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడుపుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, ఐటిసి నుంచి వచ్చే సి ఎస్ ఆర్ నిధులు ప్రజల అవసరాల నిమిత్తం ఖర్చు పెడుతూ యువతకు క్రీడా ప్రాంగణం, సారపాక ప్రజల ఆరోగ్య సమస్యలకు ముఖ్యముగా కావలసిన ఈఎస్ఐ హాస్పిటల్, ఇంటి నంబర్లు వాటి పన్నులు, ఇంటింటికి మంచి నీటి సౌకర్యం (మిషన్ భగీరథ), విద్యార్థులకు, యువతకు మేధాశక్తి పెరుగుదలకు వారి బంగారు భవిష్యత్తు కొరకు ఒక ప్రత్యేక గ్రంథాలయం, అదేవిధంగా స్మశాన వాటిక తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని సారపాక ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పెద్దలు, గ్రామ పెద్దలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మరికల్ మండల గ్రామ పంచాయతీ సర్పంచ్ ,వార్డ్ మెంబర్ల నామినేషన్ల క్లస్టర్ వివరాలు.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,29)**

మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీడీవో పృథ్వీరాజ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 సందర్భంగా మరికల్ మండల పరిధిలో సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు పదవులకు నామినేషన్ స్వీకరించడానికి ఆరు క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన సూచించారు.



నామినేషన్ క్లస్టర్ వివరాలు:

1)మరికల్ పట్టణ కేంద్రానికి మరికల్ క్లస్టర్ గా ఉంటుంది,

2) అప్పంపల్లి, పసుపుల, ఇబ్రహీంపట్నం, గ్రామాలకు పసుపుల క్లస్టర్ కేంద్రంగా ఉంటుంది,

3) జిన్నారం, చిత్తనూరు, ఎక్లాస్పూర్, గ్రామాలకు జిన్నారం క్లస్టర్ గా ఉంటుంది. .4)తీలేరు ,పెద్ద చింతకుంట ,వెంకటాపూర్ గ్రామాలకు తీలేరు క్లస్టర్ కేంద్రంగా ఉంటుంది,

5)మాధవరం ,పల్లె గడ్డ, పూసలపాడు, రాకుండా, గ్రామాలకు మాధ్వార్ క్లస్టర్ కేంద్రంగా ఉంటుంది ,

6)కన్మనూర్, బుడ్డగాని తండా, ఎలిగండ్ల, గ్రామాలకు కన్మనూర్ క్లస్టర్ కేంద్రంగా ఉంటుందని తెలియజేశారు.

ఎన్నికల షెడ్యూలు

నామినేషన్ల స్వీకరణ 30- 11- 2025 ,నుండి 2- 12 -2025 వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని సూచించారు. నామినేషన్ పత్రాల పరిశీలన తేదీ 3, 12, 2025, సాయంత్రం ఐదు గంటల వరకు జరుగును. చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితా విడుదల తేదీ 3, 12, 2025 ,సాయంత్రం ఐదు గంటల తర్వాత తెలియపరచబడును. ఆపిల్ స్వీకరణకు చివరి తేదీ 4, 12 ,2025 సాయంత్రం ఐదు గంటల వరకు ఉండును. నామినేషన్ ఉపసంహరణ తేదీ 6, 12 ,2025, మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉండును. పోటీలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితా ప్రకటన తేదీ 6 ,12 ,2025 మధ్యాహ్నం మూడు గంటలకు, ప్రదర్శించబడుతుందని ఆయన తెలిపారు. ఇట్టి విషయాన్ని మరికల్ మండల కేంద్రంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల స్థానిక పంచాయతీ ఎన్నికల్లో భాగస్వాములుగా ఉండేవారు గమనించి పాటించాలని కోరారు.

# సాయిబాబా ఆలయాన్ని దర్శించుకున్న రాము



**అక్షర కలం, ఆమనగల్లు :**

ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి శ్వేత రాము దంపతులు శనివారం మహారాష్ట్రలోని సాయిబాబా ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు వారికి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనం అందుకున్నారు. వారి వెంట కుటుంబ సభ్యులు మరియు భూపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా దీక్ష దివాస్

**అక్షర కలం, ఆమనగల్లు :**



కడ్తాల్ మండలలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన దశ, దిశను మార్చిన అపురూప ఘట్టం దీక్షా దివస్. 'తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో' కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో' అని ప్రకటించి ఆమరణ నిరాహారదీక్ష కోసం సిద్దిపేటకు బయలుదేరి సరిగ్గా నేటికి 16 ఏండ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ ఎస్ శ్రేణులు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కడ్తాల్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ పాల్గొని కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులయ్యారని వారి ప్రాణ త్యాగానికి ప్రతిఫలం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. ఈరోజు తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ పార్టీ, అనుభవం లేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తూ ఉన్నారని ప్రస్తుతం జరగబోతున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, డైరెక్టర్ సేవ్య నాయక్, నాయకులు లాయక్ అలీ,నరసింహ,అశోక్, రామచంద్రయ్య,మహేష్, పాండు నాయక్,దాసు, యాదయ్య, నాగర్జున, కృష్ణ,జంగయ్య, రాజు, శ్రీకాంత్, సురేష్,సత్యం, రవి,వెంకటేష్, జగన్, శేఖర్,కుమార్, అంజి కుమార్,మల్లేష్ నాయకులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజావాణి రద్దు.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, నవంబర్ 29)**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించు వివరాలను పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.



## నీలగిరి ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా మండల పూజ..







అక్షర కలం నల్లగొండ

స్థానిక ఎస్ ఎల్ బీసీ లోని నీలగిరి ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం ధ్వజారోహణ మహా మండల పూజ కన్నుల పండుగ జరిగింది. వందలాది మంది స్వాములు పాల్గొని అయ్యప్ప పూజలు నిర్వహించారు అనంతరం స్వాములకు భక్తులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బీరవెల్లి గోపాల్ రెడ్డి, అర్చకులు పెన్నా సుబ్రహ్మణ్య శాస్త్రి, మాజీ కౌన్సిలర్ చిన్నాల అలివేలు జానయ్య, కందికొండ శ్రీనివాస్, ఆమనగంటి బిక్షా రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీహరి, మాలే సతీష్ రెడ్డి, కంజర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో ఘనంగా దీక్ష దివస్ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.

ఇల్లందు / అక్షర కలం.

దీక్ష దివస్ సందర్భంగా తెలంగాణ జాతిపిత కేసీఆర్ త్యాగాలను గుర్తుచేసుకుంటూ ఇల్లందు ఉద్యమనాయకులు బిఆర్ఎస్ వ్యవస్థాపక నాయకులు దిండిగాల రాజేందర్ నాయకత్వంలో తెలంగాణ తల్లికి పూల మాల వేసి కేసీఆర్ చిత్రపటానికి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇల్లందు జగదాంబ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జరిగిన సమావేశం ఇల్లందు పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జబ్బార్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలోబిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యమ స్మృతులను కేసీఆర్ చేసిన త్యాగాలను గుర్తుచేశారు. ఉద్యమంలో 2009 నవంబర్ 29 న ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపిన కేసీఆర్, తెలంగాణ వచ్చాడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో ఆమరణ దీక్షకు పూనుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం యావత్తు అగ్నిగుండం అయ్యిందన్నారు. ప్రజలంతా యువత రోడ్లమీదకు వచ్చి రననినాదాలు చేశారని, ఎగసిపడుతున్న ప్రజా ఉద్యమాన్ని నిలువ రించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అవుతుందని ప్రకటించారు. అనంతరం కేసీఆర్ దీక్ష విరమించాక తెలంగాణ ప్రజలను వంచన చేస్తూ వలసవాదుల వత్తిడికి తలొగ్గి ప్రకటనను వెనకకు



తీసుకున్నారన్నారు. ఈ సందర్భాన్ని ఆనాటి కేసీఆర్ త్యాగాన్ని గుర్తు చేసే దీక్షదివాస్ ను ఇల్లందు బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా కేసీఆర్ దీక్షా ఫోటోలను చేతబూని ఘనంగా నిర్వహించారు. ఈ




కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు టీబీజీక్స్ రాష్ట్ర నాయకులు రంగనాధ్ , షేక్ అబ్దుల్ నబి, భావుసింగ్ నాయక్, వసంతరావు, ఉపేందర్, బీబి, మధార్ బీ, విరస్వామి కడగంచి పద్మ, మౌనిక భవాని, భాగ్య మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సీఎంతో బొట్టుగూడ పాఠశాలకు నూతన భవన ప్రారంభోత్సవం

-రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

-పాఠశాల నూతన భవన నిర్మాణం పట్ల పూర్వ విద్యార్థుల హర్షం

-మంత్రి కోమటి రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



నల్గొండ పట్టణంలో అత్యంత ప్రాముఖ్యత చెందిన బొట్టుగూడ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణాన్ని కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టడం పట్ల బొట్టుగూడ పాఠశాల పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. దాదాపు ఏడు దశాబ్దాల చరిత్ర గలిగి జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు, ఎందరో ప్రముఖ ఉపాధ్యాయులు బోధించిన బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్నేళ్ళుగా ప్రయివేటు భవనంలో కొనసాగుతోంది. ఈ పాఠశాలకు శాశ్వత భవనం కావాలని మంత్రికి పూర్వ విద్యార్థులు విజ్ఞప్తి చేయగా ప్రకాశం బజార్ సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో రూ. 8 కోట్ల వ్యయంతో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టారు. కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ విద్య, ఇంగ్లీష్ అండ్ ఉర్దూ మీడియం బోధనకు ప్రాధాన్యత ఇస్తూ నిర్మాణం చేపట్టారు. ఇందుకు కృతజ్ఞతగా బొట్టుగూడ పాఠశాల పూర్వ విద్యారులైన నల్గొండ జిల్లా వక్ఫ్ బోర్డు ప్రసిడెంట్ హాఫీజ్ ఖాన్, జీహెచ్ఎంసీ అడిషనల్ కమీషనర్ ఎన్. రఘుప్రసాద్, అడిషనల్ ఎస్పి. పూర్ణ చందర్, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకట రమణ, అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ హలీం, గొట్టిపర్తి వేణుగోపాల్, ఏ. విశ్వేశ్వర్ రావు తదితరులు మంత్రి వెంకట రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. కాగా, నూతనంగా నిర్మిస్తున్న బొట్టుగూడ పాఠశాల నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీద దీన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి కోమటి రెడ్డి వెల్లడించారు.

## నూతి సత్యనారాయణ గౌడ్ (కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు) కు బీసీ , ఎస్సీ , ఎస్టీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం .

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





ఖమ్మం : బీసీ కులాల సమన్వయకర్త శ్రీ కత్తి నెహ్రూగౌడ్ తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు స్వగృహములో శ్రీ నూతి సత్యనారాయణ గౌడ్ నూతనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నియామకం అయినా సందర్భంగా జిల్లా గౌడ సంఘం , బీసీ కుల సంఘాల నాయకులు మరియు ఎస్సీ , ఎస్టీ కుల సంఘాల నాయకులు ఆత్మీయంగా ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా శ్రీ నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ నన్ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమించడానికి సహకరించిన డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్కకు , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బొమ్మ గాని మహేష్ కుమార్ గౌడ్ , జిల్లా మంత్రులు శ్రీ తుమ్మల నాగేశ్వరావుకు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి , ఎంపీ శ్రీ రఘురాం రెడ్డి కి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు . అలాగే నాను ఆత్మీయంగా ఇంటికి ఆహ్వానించి ప్రేమతో సత్కరించి సన్మానించిన కత్తి నెహ్రూ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . నాను అభిమానంతో ఆత్మీయంగా సన్మానం చేసిన బహుజన నాయకులు అందరికీ పేరుపేరునా నా ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు . ఈ సందర్భంగా కత్తి నెహ్రూ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా శ్రీ నూతి సత్యనారాయణ గౌడ్ ను నియమించడంలో బీసీలకు ఆత్మగౌరవ లభించిందని దానికి కారణమైన ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి మా బహుజన కులాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞత లు ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు . రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకు సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ల సారథ్యంలో బీసీలకు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో సముచిత స్థానం న్యాయం కలగడానికి మీరు ప్రోత్సహిస్తున్న తీరు హర్షించదగిన విషయం అన్నారు . మీరిచ్చిన ఆ హామీని మీ ఇరువురి నాయకత్వంలో పార్లమెంటులో రాజ్యాంగం 9వ షెడ్యూల్ లో చేర్చడంలో ప్రముఖ పాత్ర వహించి దాన్నినీ సాధించడానికి కృషి చేయాలని కోరారు . బీసీ కులస్తులు మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుంటారని వారన్నారు . బీసీలు ఈ ప్రభుత్వానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో బొమ్మ రాజేశ్వరరావు , చిత్తలూరి నర్సయ్య గౌడ్ , బోల్లికొండ దర్గయ్య గౌడ్ , పెళ్లూరి విజయకుమార్ , లింగాల రవికుమార్ , కే శ్రీనివాస్ , వీరు నాయక్ , దరిపెల్లి కిరణ్ , మార్కం లింగయ్య గౌడ్ , అంబాల వెంకటేశ్వర్లు గౌడ్ , గుడిద శ్రీనివాస్ గౌడ్ , బొలగాని శ్రీనివాస్ గౌడ్ , గుసుగుంట్ల వాసు గౌడ్ , మరికంటి రామ్ గోపాల్ గౌడ్ , ముళ్లపాటి సీతారాములు , బాల బోయిన నరసింహారావు గౌడ్ , పెద్దబ్రోలు లక్ష్మయ్య గౌడ్ , ఉయ్యూరు నాగేశ్వరరావు గౌడ్ , పరస రవి గౌడ్ , పుల్లూరు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా దీక్ష దివస్.

అక్షర కలం నాగార్జునసాగర్ ః

దీక్షా దివస్ ను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీ లోని పైలాన్ కాలనీ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా బిఆరెస్ నాయకులు పలువురు మాట్లాడుతూ కెసిఆర్ నవంబర్ 29. 2009 సంవత్సరంలో దీక్ష చేపట్టిన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా లక్షలాదిమంది రోడ్లమీద కొచ్చి పోరాడి నందుకు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని నాయకులు పేర్కొన్నారు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టకపోతే తెలంగాణ వచ్చేది కాదన్నారు కేసీఆర్



ఉద్యమంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం మెడను వంచి రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందని అందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి సీనియర్ నాయకులు సయ్యద్ గౌస్ భాయ్ సయ్యద్ మక్షుద్ భాయ్ మునావత్ లక్ష్మణ్ నాయక్ చంద్రమౌళి నాయక్ నకిరేకల్ సైదులు ఎల్ దేశనాయక్ కాంపల్లి రామస్వామి దాసరి హనుమంతు పల్లవోలు శ్రీను మంద శాంత ఎం ఎంకోజి సిరికొండ మధు షేక్ రఫీ షేక్ షరీఫ్ షేక్ నజీర్ షేక్ గని పి శివ నాగులుపి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 29:

కేంద్ర ప్రభుత్వం పాత విత్తన చట్టం - 1966 ను మార్చి నూతన విత్తన చట్టం - 2025 తీసుకురావాలనే ఆలోచనతో ప్రతిపాదించిన ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ




మందిరంలో నిర్వహించిన ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మహేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విత్తన చట్టం 2025 ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు,



ఆదర్శ రైతులు, సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులు, విత్తన డీలర్లు, ఎఫ్ పి ఓ సభ్యులకు అవగాహన కల్పించి, అభిప్రాయ సేకరణ వివరాలను ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు.... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### 220 కోట్లతో అభివృద్ధి క్రింద త్రాగునీటి పనులు
### నగరాన్ని ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం నగరంలో 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనులు నాలుగు కాలాల పాటు స్థిరంగా ఉండే విధంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు.కార్పొరేటర్లు, ప్రజలు మున్సిపల్ కమీషనర్ కు సహకరిస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. అమృత్ పథకం క్రింద ఖమ్మం మున్సిపాలిటీకి 220 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు కూర్చొని చేపట్టాల్సిన పనుల యొక్క డిపిఆర్ తయారు చేయాలని అన్నారు. డిసెంబర్ నెలలో అమృత్ పనులకు టెండర్ పిలిచి రాబోయే వేసవి కాలం నాటికి పనులు పూర్తి చేయాలని, నగర వ్యాప్తంగా 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో డ్రైయిన్ నిర్మాణం కోసం మరో 200 కోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే సౌకర్యం కల్పించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, అలాగే ప్రక్కన శిల్పారామం నిర్మిస్తున్నామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి అవకతవకలు లేకుండా సజావుగా ఎన్నికల నిర్వహించాలి



నాంపల్లి అక్షర కలం

నాంపల్లి ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్లో ఎలాంటి అవకతవకలు లేకుండా సజావుగా సమర్థవంతంగా నిర్వహించాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి శనివారము పేర్కొన్నారు డిసెంబర్ 11న జరిగే గ్రామపంచాయతీ పోలింగ్పై శనివారము ప్రిసైడింగ్ ఆఫీసర్స్ అధికారులు శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ పోలింగ్ లో ఎలాంటి అవకతవకలు జరగకుండా సమర్థవంతంగా పోలింగ్ నిర్వహించాలని ఆమె కోరారు మర్రిగూడ నాంపల్లి మండలాల్లో ఎలక్షన్ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్ శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మర్రిగూడ నాంపల్లి ఎంపీడీవో మునయ్య రామకృష్ణ శర్మ తహసిల్దార్లు జక్కర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు క్రీడా పోటీలు



అక్షర కలం సూర్యాపేట



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహ రావు అధ్యక్షతన మంగళవారం నాడు జిల్లాలో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు గారు ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ దివ్యాంగులు క్రీడల ఆటలు ఆడుతూ స్పోర్ట్స్ ద్వారా దివ్యాంగులలో మానసిక ఉల్లాసం, మనోధైర్యం కలుగుతుందన్నారు , అనంతరం జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించారు.దివ్యాంగులు క్యారం బోర్డ్, చెస్, పరుగుపందెం,షార్ట్ పుట్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి డిసెంబర్ 3న జరిగే జిల్లా స్థాయి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వెంకట రమణ, డి.ఈ.వో అశోక్ ,జిల్లా యూత్%ఉ% స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి,సిడీపీవో , సూపర్ వైజర్స్,కార్యాలయ సిబ్బంది,దివ్యాంగుల సంఘాల అధ్యక్షులు, నాయకులు , అపూర్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని విధి గా అమలు చేయాలి

-ఏ చిన్న నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికలలో ఏ చిన్న నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె నల్లగొండ మండలంలోని దండం పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ దాఖలు చేసుకునే విధంగా అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. ఏ ఫారం తప్పు లేకుండా పూర్తి చేయాలన్నారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణకు శనివారం చివరి గడువు అయినందున 5 గంటల లోపు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారికి అనుమతి ఇవ్వాలన్నారు. ఐదు గంటల తర్వాత ఎలాంటి నామినేషన్లనుమతించవద్దని, నామినేషన్ల సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఎంపీడీవో యాకూబ్ నాయక్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలపై ఎంపీ రఘువీర్ రెడ్డి కి వినతి

అక్షర కలం నల్లగొండ



తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించాలని నలగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి జిల్లా రేషన్ డీలర్ సంఘం ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా17200 మందికి పైగా రేషన్ డీలర్లు పనిచేస్తున్నారని ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను రేషన్ కార్డు దారులకు పంపిణీ చేస్తూ ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నామని, గోదాముల నుండి రేషన్ షాపులకు వచ్చే సరుకులు సరైన తూ కాలు లేకుండా ఇవ్వడం వల్ల రేషన్ డీలర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారం వచ్చే సరుకులకు హమాలీ ప్రభుత్వమే భరించాలని ఇప్పటికీ రేషన్ డీలరే భరిస్తున్నాడని, కాంగ్రెస్ మేనిఫెస్టో లో ప్రభుత్వంలో రేషన్ డీలర్లకు 5000 గౌరవ వేతనం ప్రతి కింటలకు 3 వందల చొప్పున కమిషన్ ఇస్తామని ఇప్పటివరకు నెరవేర్చలేదని వాటిని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి, జిల్లా అధ్యక్షుడు పాశపల్లి నాగరాజు, కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, రాజా రమేష్, బొల్ల వేణుగోపాలరావు, సముద్రాల యాదయ్య పాల్గొన్నారు

## ఎంపీ వద్దిరాజు కొత్తగూడెం దీక్షా దివస్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగాలంటే, అది తమ పార్టీ పాలనలోనే సాధ్యమవుతుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.గాంధీజీ చూపిన అహింసా మార్గంలో మహోద్యమాన్ని నడిపించి కఠోరమైన దీక్ష చేబూని ఢిల్లీ పాలకుల మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ జాతిపిత అని కొనియాడారు.దీక్షా దివస్ సందర్భంగా కొత్తగూడెం తెలంగాణ భవన్ లో శనివారం జరిగిన సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ అధ్యక్షులు, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు,బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితర ప్రముఖులు ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,రాష్ట్రంలో రెండేళ్ల నుంచి రాక్షస పాలన సాగుతున్నదని,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు ఊక దంపుడు ఉపన్యాసాలిచ్చి మోసం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ నాయకులు 42% రిజర్వేషన్లతో పాటు బీసీల సంక్షేమం, అభివృద్ధికి 56 వాగ్దానాలు చేసి,ఆచరణలో మాత్రం ఏ ఒక్కటి కూడా అమలుపర్చలేదని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.ఎన్నికల నోటిఫికేషన్ లో పేర్కొన్నట్లు 23% కాకుండా అందులో సగం సర్పంచ్ స్థానాలు కూడా కేటాయించకపోవడం బాధాకరమన్నారు.బీసీలు మాత్రమే కాకుండా కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువత, మహిళలు, మైనారిటీలు రేవంత్ రెడ్డి పాలనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేందుకు గాను కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టి ఈరోజుకు 16 ఏళ్ల పూర్తయ్యిందన్నారు.ఇది మర్చిపోలేని, మరుపురాని చారిత్రాత్మకమైన రోజు అని, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టడమే కాక అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ పేరు ప్రఖ్యాతలు సూర్యచంద్రులు ఉన్నంత వరకు నిలిచి ఉంటాయని ఎంపీ వద్దిరాజు వివరించారు.ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంత్రిగా కేటీఆర్ ఉన్న పదేళ్లలో హైదరాబాద్ ఐటీ, ఫార్మా రంగాలలో అగ్రగామిగా నిలిచిందని,ఈ వాస్తవాన్ని నిన్న ఒక సందర్భంలో బీజేపీ నాయకులు కూడా ప్రస్తావించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ 25వ వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా వరంగల్ లో జరిగిన భారీ బహిరంగ సభకు 10 లక్షలకు పైగా జనం తరలివచ్చి పార్టీకి, మహానేత కేసీఆర్ బ్రహ్మరథం పట్టడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారని,అప్పుడే తమకు న్యాయం జరుగుతుందని బీసీలతో పాటు అన్ని వర్గాల వారు ఎదురు చూస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ దీక్షాదివస్ సందర్భంగా ఇందుకోసం మనమందరం ప్రతిన బూనుదాం అని ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశానికి ముందు తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.మహానేత కేసీఆర్ నాయకత్వాన జరిగిన తెలంగాణ మహోద్యమానికి సంబంధించిన ఛాయా చిత్రపదర్శనను ఏర్పాటు చేశారు.రాష్ట్రాన్ని సాధించి పెట్టి తెలంగాణ ప్రజల దాస్య శృంఖలాలు తెంచిన మహానేత, అభివృద్ధి ప్రదాత కేసీఆర్ చిత్రపటానికి ఫోటోకు ఎంపీ రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యేలు పాలాభిషేకం చేశారు.తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలజల్లిన తర్వాత సమావేశం ప్రారంభమైంది.కార్యక్రమంలో నాయకులు రంగనాథ్,కనకేష్ పటేల్,రాజా గౌడ్,తొగరు రాజశేఖర్,కే.నవతన్,అనుదీప్,శాంతి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.దీక్షాదివస్ సందర్భంగా తెలంగాణ భవన్,దాని పరిసరాలు గులాబీ మయంగా మారింది, జెండాలు, ఫ్లెక్సీలు,బ్యానర్లు,తోరణాలతో నిండిపోయింది.ఈ సమావేశానికి పలువురు ఉద్యమకారులు,గులాబీ కండువాలు ధరించిన బీఆర్ఎస్ శ్రేణులు సుమారు 3వేల మంది హాజరయ్యారు,వీరంతా "జై తెలంగాణ జైజై తెలంగాణ","జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.సమావేశం అనంతరం అందరూ కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# నామినేషన్లన్నిటిని టీ పోల్ యాప్‌లో అప్లోడ్ చేయాలి

-నామినేషన్ల పరిశీలన సమయం వరకు కుల, బ్యాంకు ఖాతా పత్రాలను అందించవచ్చు

-పోలీసులు గ్రామపంచాయతీ ముందు భారీకేడ్లు ఏర్పాటు చేయాలి

-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

అభ్యర్థులు నామినేషన్ వేసే సమయంలో బ్యాంకు ఖాతా, కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించని పక్షంలో నామినేషన్ల పరిశీలన సమయం వరకు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె తిప్పర్తి మండలంలోని తిప్పర్తి, మామిడాల, పజ్జూరు గ్రామ పంచాయతీలలో మొదటి విడత నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు వచ్చిన నామినేషన్లు, అభ్యర్థులకు సమస్యలు ఎదురైతే హెల్ప్ డెస్క్ ద్వారా సూచిస్తున్న వివరాలు, తదితరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఒక అభ్యర్థి ఎన్ని సెట్లు నామినేషన్ వేస్తున్నారో వాటిని భద్రపరచాలని, అభ్యర్థులకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాలన్నారు. వచ్చిన నామినేషన్లన్నిటిని టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులు నామినేషన్ సమయంలో కుల ధ్రువీకరణపత్రాలు సమర్పించ లేకపోతే డిక్లరేషన్ ఫామ్ లో గెజిటెడ్ సంతకంతో సమర్పించి, కరెంట్ అకౌంట్ లేనట్లైతే పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్ ఇచ్చి నామినేషన్ల పరిశీలన లోపు ధ్రువీకరణ, బ్యాంక్ అకౌంట్ పత్రాలను అందజేయాలని చెప్పారు. మొదటి విడత నామినేషన్ల సమర్పణకు శనివారం చివరి రోజైనందున ఐదు గంటల వరకు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారికి మాత్రమే అనుమతి ఇచ్చి నామినేషన్లు తీసుకోవాలని చెప్పారు.ఐదు గంటల తర్వాత అదనంగా 100 మీటర్ల దూరంలో ఉండే విధంగా పోలీసులు గ్రామపంచాయతీ ముందు భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు, తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో సుధాకర్, ఆర్‌ఐ ధ్రువ అర్జున, కృష్ణ ఉన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత: ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి



(అక్షర కలం, నారాయణపేట, జిల్లా, ప్రతినిధి, నవంబర్,29)

మక్తల్: గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అక్రమ కార్యకలాపాలను నిరోధించేందుకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా, మక్తల్ మండలంలోని జక్లేర్ గ్రామానికి చెందిన కలాల్ శివాజీ గౌడ్ %ూ/శీ% నారాయణ గౌడ్ నిర్వహిస్తున్న కిరాణా షాపులో అక్రమ మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ సిబ్బంది, మక్తల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. దాడుల సందర్భంగా మొత్తం 33.24 లీటర్ల అక్రమ మద్యం, దాదాపు ?25,000/- విలువ గల మద్యంను స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించి కలాల్ శివాజీ గౌడ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## డిసెంబర్ 17 వరకు ప్రజావాణి రద్దు - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. డిసెంబర్ 17 వరకు గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యా దులు సమర్పించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షులు నూతి

### శాలువా కప్పి అభినందించిన రామసహాయం



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణ..పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని శనివారం నగరంలోని వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డి సత్యనారాయణకు శాలువా కప్పి అభినందించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఘన విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, ముళ్లపాటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్లు సీట్ బెల్టుల వినియోగం.. డ్రైవర్లకు రక్షణ కవచాలు: ఎస్సై కవిత

అక్షర కలం/ సత్తుపల్లి:

హెల్మెట్లు సీట్ బెల్టుల వినియోగంతో డ్రైవర్లకు రక్షణ కవచాలుగా పనిచేస్తాయని వెంసూర్ ఎస్సై కవిత అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ భాగంగా వేంసూరు మండలం మర్లపాడులో వాహనాల తనిఖీలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి పట్టుబడిన పలువురు వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ముఖ్యంగా వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు



ఫోన్‌లను ఉపయోగించకపోవడం వంటి నియమాలతో ప్రమాదాల అవకాశాలను పూర్తిస్థాయిలో తగ్గిస్తాయని అన్నారు. తరచుగా పరధ్యానంలో వాహనాలు నడుపుతూ.. ప్రమాదాలకు గురి అవుతున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం మాత్రమే కాకుండా సమాజానికి దోహదపడే మార్గమని అన్నారు.

# ఉపకార వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి

### -హెడ్మాస్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి ప్రీ మెట్రిక్, పోస్టుమట్రిక్ ఉపకార వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ప్రి మెట్రిక్, పోస్ట్



మెట్రిక్ స్కాలర్షిప్ ల విషయమై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు పొందే విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని, ఇందుకుగాను తక్షణమే ఎంఈఓ లు హెడ్మాస్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని, హెడ్మాస్టర్లు తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి స్కాలర్షిప్ ల విషయాన్ని తెలియజేసి స్కాలర్షిప్ పొందేందుకు అవసరమైన ఆధార్, బ్యాంకు ఖాతా, కులము, ఆదాయ ధ్రువపత్రాలు వంటివి సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్కాలర్షిప్ ల మంజూరు విషయంలో బ్యాంకు ఖాతా ప్రారంభించేందుకు బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని, అదేవిధంగా కులము, ఆదాయ ధ్రువపత్రాల జారీ విషయంలో తహసిల్దార్ తో మాట్లాడిన తర్వాత సమస్య ఉంటే నేరుగా రెవెన్యూ అదనపు కలెక్టర్ కు తెలియజేయాలన్నారు. ఎంఈవోలు ఒక చెక్ లిస్టు ను తయారు చేసుకొని చెక్ లిస్ట్ ప్రకారం అన్ని ధ్రువపత్రాలు, ఫోటోతో సహా ఆన్లైన్ చేయాలని, స్కాలర్షిప్ లు పొందడం విద్యార్థుల హక్కు అని అన్నారు. స్కాలర్షిప్ ల విషయమై మండల విద్యాశాఖ అధికారులు తక్షణమే హెడ్మాస్టర్లతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. వారం రోజుల్లో ఉపకార వేతనాల దరఖాస్తుల అప్లోడింగ్ లో పురోగతి కనిపించాలని ఆమె ఎంఈఓ లను ఆదేశించారు. స్కాలర్షిప్ ల పై ప్రతిరోజు తనకు నివేదిక సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతిని ఆదేశించారు. ఎంఈఓ లు స్కాలర్షిప్ ల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. గ్రామాలలో బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలని చెప్పారు. మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని ఆదేశించారు. ఎంఈఓల సమావేశానికి ఆలస్యంగా వచ్చిన ఎంఈఓ లకు సోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, సాంఘిక సంక్షేమ డిడి శశికళ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్, ఎల్డిఎం శ్రామిక్, తదితరులు హాజరయ్యారు.

## త్రివేణి లో ఘనంగా ప్రొఫెషనల్ డే



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

త్రివేణి పాఠశాలలో తల్లిదండ్రుల వృత్తుల గొప్పతనం తెలియజేయడం కొరకు విద్యార్థిని విద్యార్థులకు ప్రొఫెషనల్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూప్రొఫెషనల్స్ డే జరుపుకోవడం అనేది పిల్లలు తమ పరిసరాల్లోని కమ్యూనిటీ సహాయకుల గురించి తెలుసుకోవడానికి ఒక ఉత్తేజకరమైన మరియు నిజ జీవిత మార్గం. చిన్న పిల్లలను వివిధ వృత్తులకు పరిచయం చేయడం వల్ల కమ్యూనిటీ సహాయకుల ప్రాముఖ్యత మరియు మన దైనందిన జీవితంలో వారు పోషించే ముఖ్యమైన పాత్ర గురించి వారికి అవగాహన కలుగుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిటీ ఎలా పనిచేస్తుందో మరియు కమ్యూనిటీలోని ప్రతి ఒక్కరూ ఎలా ముఖ్యమైన పనిని కలిగి ఉన్నారో పిల్లలకు నేర్పించడానికి ఇది ఒక గొప్ప మార్గం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు రకరకాల వేషధారణలో వచ్చి అలరించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సిఆర్ఓ మురళి కృష్ణ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## " దీక్షా దివస్" కార్యక్రమము విజయం వంతం:

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 29)

నారాయణపేట: నారాయణపేట జిల్లా కేంద్రంలో సింగారం చౌరస్తా వద్ద శనివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు.యస్.రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ శాసనసభ్యులు , చిట్టెం రామ్ మోహన్ రెడ్డి , కొడంగల్ మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి మరియు జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉద్యమ కారులు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ....నవంబర్ 29, 2009 ఇది యావత్తు తెలంగాణ ప్రజలకు ఎంతో సుపరిచిత మైన రోజు.కేసిఆరో చచ్చుడో... తెలంగాణ వచ్చుడో " అని గర్జించి కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన చారిత్రాత్మకమైన రోజు 14 ఏళ్ల సుదీర్ఘమైన మలిదశ ఉద్యమం సాకారమైన రోజు....చావును సైతం లెక్క చేయకుండా కేసిఆర్ గారు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడడం ఫలితంగా, ఎంతో మంది విద్యార్థుల బలిదానాలు కారణంగా, కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు వంట వార్పు, రైల్ రోకో, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె వంటి మరెన్నో ఉద్యమాలు చేయడం కారణంగా చేసేది ఏమీలేక అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది.2004 ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేస్తామని అప్పటి టిఆర్ఎస్ ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీలు పొత్తు పెట్టుకొని, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేయడం వల్లనే 2004 నుంచి 2014 వరకు వందల మంది విద్యార్థులు, ఎంతో మంది ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వచ్చింది.తొలిదశలో ఎంతో మంది పోరాడినా, మలిదశ ఉద్యమం చేపట్టి చావును సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని తీసుక రావడమే కాకుండా, పదేళ్ళ పాటు దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన కేసిఆర్ గారు యావత్తు నాలుగున్నర కోట్ల మంది ప్రజానికానికి తెలుసు. అలాంటి మహానీయుడైన కేసిఆర్ ప్రతినిత్యం పూజించినా తప్పు లేదు.మళ్ళీ ఒక్కసారి ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను నెమరువేసుకోవాల్సిన అవసరం నెలకొంది.తదుపరి ఉద్యమ నాయకులకు శాలువ, పూలమాలతో సన్మాన కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల, గ్రామా కమిటీ సభ్యులు, యువ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి ...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

లైటింగ్, గ్రీనరీ, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు

కళలు, సాంస్కృతిక కార్యక్రమాల అవసరాలకు తగట్టు కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దాలి

భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి, చేపట్టవలసిన ఆధునీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం భక్త రామదాసు కళాక్షేత్రాన్ని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. కళాక్షేత్రం మొత్తం కలియతిరుగుతూ చేయవలసిన పనులను పరిశీలించారు. కళా క్షేత్రంలో చేపట్టవలసిన ఆధునీకరణ పనులపై టాప్ ప్రూఫ్ లీకేజీ, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్, పార్కింగ్, కలర్ వాష్, పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కల పెంపు, నిర్వాహణ, మరమ్మత్తు పనులపై



అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కళలకు, కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి, మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తరామదాసు కళాక్షేత్రం ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు, గోడలకు సంప్రదాయక వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, టాప్ ప్రూఫ్ వాటర్ లీకేజీ, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు, పూర్తి స్థాయి మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, కళాక్షేత్రంలో ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా రూపొందిచాలని అన్నారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో మైక్ వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని తెలిపారు. ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా స్టేజీ




ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు.ఇంజనీరింగ్ అధికారులు తయారుచేసిన మోడల్ డిజైన్ మ్యాప్ లు, ఆర్కిటెక్చర్ రూపొందించి నమూనా వీడియోను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమీషనర్ అనిల్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు సైదులు, మునిసిపల్ డిఇ ధరణి కుమార్, ట్లౌన్ ఫ్లానింగ్ అధికారి సంతోష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955